

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శనివారం 26 జులై 2025

పేజీలు 12


# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కమిటీ చైర్‌పర్సన్ డా. ఎస్. వెంకటేశ్వర్**

**రెండవ త్రైమాసిక జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం**

**జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలను డివిజన్ అధికారులు స్వయంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలి**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలను డివిజన్ అధికారులు స్వయంగా తనిఖీ చేసి తక్షణమే పరిష్కరించాలని, అలాగే అట్రాసిటీ కేసులను వేగంగా పరిష్కరించాలంటూ కలెక్టర్, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ చైర్‌పర్సన్ డా. ఎస్.వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో, ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దౌర్జన్యాలపై, అలాగే గత సమావేశంలో చర్చించిన అంశాల పరిష్కార స్థితిని సమీక్షించేందుకు, 2025 ఏడాది రెండవ త్రైమాసిక జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి డిఆర్ఓ నరసింహులు, సత్యవేడు సూళ్లూరుపేట ఎమ్మెల్యేలు ఆది మూలం, నెలవల విజయశ్రీ, ఎమ్మెల్సీ బల్లికళ్యాణ చక్రవర్తి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై ఆయా శాఖల సమాధానాలను పరిశీలించిన అనంతరం, జాప్యం జరిగిన అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అట్రాసిటీ కేసులు త్వరితంగా పరిష్కారమయ్యేలా పోలీస్ శాఖ కృషి చేయాలని కోరారు ఎస్సీ, ఎస్టీ వర్గాల ఇళ్లకు సంబంధించి పట్టాలు మంజూరు చేయాలంటూ కమిటీ సభ్యులు వినతిపెట్టగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. సరైన డాక్యుమెంట్లు ఉంటే తప్పకుండా పట్టాలు

మిగతా 2లో









## ఎమ్మెల్యే బొజ్జలతో తుడా చైర్మన్ సుడిగాలి పర్యటన

**శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం**

**ఎమ్మెల్యే నిధులు, తుడా నిధులుతో శ్రీకాళహస్తికి మహర్దశ**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా తిరుపతి పట్టణ అభివృద్ధిసంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఏ డే విత్ తూడా చైర్మన్ అనే కార్యక్రమంలో భాగంగా తుడా పరిధిలో 9 నియోజకవర్గాలలో స్థానిక శాసనసభ్యులతో కలిసి పర్యటించి సమస్యలను గుర్తించి వాటిని అక్కడే పరిష్కరించే విధంగా సరికొత్త కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా మొదటగా శుక్రవారం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి తుడా అధికారులతో కలిసి శ్రీకాళహస్తి నియోజకవర్గం చేరుకున్నారు. అక్కడ స్థానిక శాసనసభ్యులు మున్సిపల్ అధికారులు అందరూ

మిగతా 2లో





## లోకమాతకు రాహుకాల అభిషేకం

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** జగజ్జనని లోకమాత అయిన బోయకొండ గంగమ్మకు శు క్రవారం రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వ హించారు. ఉదయాన్నే ఆలయ అర్చకులు వేద పండితులు ఆధ్వర్యంలో అమ్మవారిని అభిషేకించి అనంతరం రాహు కాల సమయంలో దంపతుల సమక్షంలో అభిషేకాలు చేశా రు. రాహుకాల అభిషేకం దంపతుల సమక్షంలో చేయడం వల్ల వారి కుటుంబాలతో పాటు లోకం సుభిక్షంగా ఉంటుం దని వేద పండితులు అంటున్నారు. పాత కళ్యాణ కట్ట వద్ద ఏర్పాటుచేసిన ఉచిత అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈఓ ఉప కమిషనర్ ఏకాంబరం ఆలయ అర్చక అధికార సిబ్బంది సేవలు అందించారు.



## పరిహారం ఇప్పించి న్యాయం చేయండి

### ఎమ్మెల్యే,జిల్లా కలెక్టరు చొరవ చూపాలని రైతులు వేడుకోలు

**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని నెల్లూరుపల్లి కొత్తపాలెం వద్ద సాగరమాల జాతీయ రహదారి పనులను పలువురు రైతులు అడ్డుకుని నష్టపరిహారం ఇప్పించాలని నిరసన తెలియజేశారు. సాగరమాల జాతీయ రహ దారి నిర్మాణం కొరకు ఉత్సాహంగా భూము లు సేకరించిన అధికారులు రైతులకు నష్ట పరిహారం అందించడంలో కాలయాపన ఎందుకని ప్రశ్నించారు. మేము గత ఏడు నెలలుగా నష్టపరిహారం కోసం గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా మాపై దయచూపడం లేదన్నారు. భూరికార్డుల్లో తప్పలు ఉంటే సరిచేసి పేదలకు న్యాయంచేయాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. నిరుపేద రైతులమైన మాపై ఎందుకు ఇంత చులకన భావం అని వారి ఆవేదన వ్యక్తం చేశారు. గూడూరు శాసనసభ్యులు సునీల్ కుమార్, తిరుపతిజిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని నిరుపేద దళిత రైతులకు పరిహారం ఇప్పించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



## వైసీపీవి దిగజారుడు రాజకీయాలు

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో క్రియాశీలకంగా వ్యవహరించాల్సిన ప్రతిపక్షం దళిత ఎంఎల్ఏపై దిగజారుడు విమర్శలు చేయడం సిగ్గు చేటని మండల ఎస్‌సి సెల్ నాయకులు విమర్శించారు. శుక్రవారం ఉదయం చిల్లకూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంఎల్ఏపై దిగాజారుడు విమ ర్శలు చేసిన వాకాడు జెడ్పీటిసి ఆమక్రిష్ణపై విరుచుకుపడ్డారు. పేద దళిత బలహీన వర్గాలకు ఒక బ్రాండ్‌గా ఉన్న ఎంఎల్ఏ విమర్శలు చేసే స్థాయి అర్హత రామకృష్ణకు లేదని ఆరోపించారు. ఈ సమావేశంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నెల్లటూరు చిరంజీవి, ఐటిడిపి గార హరి, వరగలి మాజీ సర్పంచ్ మూగ శంకరయ్య పసల వెంకటేశ్వర్లు, దాసరి శైలజ, చిట్టెటి శ్రీనివాసులు (కీరవాణి), గద్దం శ్రీనివాసులు, గారా విక్రమ అశోక్, బండి మురలి, వాదనాల శ్రీనివాసులు, తలారి సుధీర్, తాని శ్రీకాంత్, పరంధామయ్య, సూళ్లూరు తంబయ్య, సూళ్లూరు సాయి, సూళ్లూరు చంద్ర, చిరంజీవి, బూదూరు ధనుంజయ, ముడి చంద్రయ్య, కడివేటి దయాకర్ పాల్గొన్నారు.



## జిల్లాలో గృహనిర్మాణ శాఖ యండి పర్యటన

**తిరుపతి బ్యూరో మేజర్‌న్యూస్:** శుక్రవారం జిల్లాలో గృహనిర్మాణ శాఖ యండి శివప్రసాద్ చిందేపల్లె ఊరందూరులోని ఎన్టీఆర్‌నగర్ లేఔట్లను సందర్శించి గృహనిర్మాణాలు పురో గతిపై అధికారులతో కలిసి పర్యటించారు. గృహనిర్మాణాలు త్వరితగతినా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని శ్రీనివాస ఆడిటోరియం నందు జిల్లాకు చెందిన అధికారులను అనధికారులతో జిల్లాలోని గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు తిరుపతి జిల్లాలో ఉన్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, మండల ఇన్చార్జిలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు అమినిటీ సెక్రటరీలతోపాటు హౌసింగ్ అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల గృహప్రవేశాలలో భాగంగా, తిరుపతి జిల్లాలో దాదాపు 14,001 ఇళ్లను లబ్ధిదారులచే 15 ఆగస్టు, 2025 కల్లా గృహప్రవేశాలను చేయించాలనే లక్ష్యంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహనిర్మాణ శాఖ అధికారి, దయాకర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ఇంజనీర్లు, మండల ఇన్చార్జులు, గ్రామసచివాలయ ఇంజ నీరింగ్ అసిస్టెంట్లు /వార్డుఆమెనిటీ సెక్రటరీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## సమాచార హక్కు చట్టం 2005పై అవగాహన

**శాంతిపురం మేజర్‌న్యూస్:** మండలంలోని అబకలదొడ్డి రైతు సేవ కేంద్రంలో చిత్తూరు జిల్లా ఏపీసీఎన్ఎఫ్, డీపీ. ఎం.జి.వాసు మాట్లాడుతూ సమాచారహక్కు చట్టం 2005 గురించి వివరిం చారు. ఈ చట్టం ద్వారా రైతులు, ప్రజలు, ప్రభుత్వ శాఖల నుండి మరియు ఇతరుల నుండి వారికి అవసరమైన సమాచారం పొందే అవకాశం ఉందని తెలియజేశారు. ఇది ఒక పాశుపతాస్త్రం గా పని చేస్తుంది అని తెలిజేశారు.రైతులు మరియు ఆర్ వై ఎస్ ఎస్. సిబ్బంది అందరికీ ప్రకృతి వ్యవసాయం పై మరియు వర్షాధారంపై ఆధారపడిన పొలంలో వేరుశెనగ పంట వేయని యెడల,వేయవలసిన పంటల వివరాలను తెలియజేశారు. ఈ సమావేశానికి, ఎన్ ఎఫ్ ఎమ్ టీ ఎస్ షఫీ. యూనిట్ ఇన్చార్జిలు ఐసిఆర్‌పిలు, రైతులు పాల్గొన్నారు.



# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

జారీ చేస్తామని తెలిపారు. అదేవిధంగా కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అలాగే ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని వినతులు వచ్చాయి. దీనిపై కలెక్టర్ సమ్మ తిస్తూ త్వరలో ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన నర్సింగ్ డిగ్రీ/ జీఎన్ఎం కోర్స్ పూర్తి చేసిన మహిళా అభ్యర్థుల కోసం సాంఘికసంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరగబోయే ఉచిత జర్మన్‌లాంగ్వేజ్ శిక్షణ జర్మనీ లో ఉద్యోగ అవకాశాలు కలిగించే కార్యక్రమం పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఆర్డీఓ కిరణ్మయి,జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికార అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, డీవీఎంసి సభ్యులు, జిల్లా అధికారులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బొజ్జలతో తుడా ఛైర్మన్ సుడిగాలి పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

కలిసి నగరంలో సమస్యలను గుర్తించేందుకు పర్యటించా రు. ముందుగా ఏపీ సీడ్స్ వద్దకు చేరుకొని అక్కడ ఉన్న పార్కును అభివృద్ధి తుడా నిధులతో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు.అక్కడే స్వర్ణముఖి ఈట్ ఫుడ్స్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఇరువురు బైక్ పైన నగరంలో పర్యటిస్తూ సమస్యలను గుర్తించారు. ముఖ్యంగా డ్రైనేజీ సమస్యలు, తాగునీటి సమస్యలపై ప్రజలు ఫిర్యాదులు చేశారు. ఇరువురు అక్కడికక్కడే అధికారులను పిలిపించి. డ్రైనేజీ మరమ్మతులు, తాగునీటి పైప్లైన్ల కోసం ఎస్టిమేషన్లు తయారు చేసి ప్రతిపాదనలు సిద్ధం చేయమని ఆదేశించారు. అనంతరం శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్‌కి చేరుకొని అక్కడి మౌలిక వసతుల కల్పన కోసం చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా తుడా నిధులతో ఆస్పత్రి ఆవరణలో గ్రీనరీ ఏర్పాటు చేయాలని తుడా ఛైర్మన్ అధికారులకు ఆదేశించారు. జయరామారావు వీధిలో పురాతన డ్రైనేజీ కాలువలను ఆధునికరించి డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడానికి పరిశీలించారు. పారిశుద్ధ్య కార్మికుల ను డ్రైనేజ్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శ్రీకాళహస్తి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను ఎమ్మెల్యేతో కలిసి తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి తిరుపతి తుడా అధికారులను సన్మానించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తుడా నిధులతో పట్టణాన్ని ఆకర్షణయంగా చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్లాస్టిక్ కవర్లు వాడితే కఠిన జరిమానాలు ఉంటాయని హెచ్చరించారు. తుడా ఛైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణంలో డ్రైనేజీ కాలువలు అభివృద్ధికి ఐదుకోట్లు నిధులు మంజూరు చేస్తా మని, గ్రీనరీ డెవలప్మెంట్ వివిధ ప్రాంతాలు అభివృద్ధికి నిర్మాణాత్మక సహకారం అందిస్తామన్నారు. అనంతరం శ్రీకాళహస్తి మండలం కమ్మ కోత్తూరు, ఏర్పేడు మండలం ముంగలపల్లెం, రేణిగుంట మండ లం కరకంబాడి తారకరామ నగర్‌లో పర్యటించి సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైసీపీపై, ఆ పార్టీ నేతలపై కూటమి నాయకులు తీవ్ర విమర్శలు

**వాకాడు, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పైన ఆ పార్టీకి చెందిన నాయకులు కొడవలూరు దామోదర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు రౌతు రామ కృష్ణల పైన కూటమి నాయకులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, దువ్వూరు మధురెడ్డి తీవ్రమైన విమర్శలు చేశారు. వాకాడులోని బ్యారేజీ గెస్ట్ హౌస్ నందు శుక్రవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మీరు చేసిన అరాచకాలు అన్ని ఇన్ని కాదన్నారు. ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పై విమర్శించే స్థాయి వాకాడు మండలం వైసిపి నాయకులు లేదన్నారు. అర్హత లేని నాయకులు కూడా ఆరోపణ చేయడం విచిత్రంగా ఉందన్నారు. మీరు చేసిన పాపాలు త్వరలోనే బయటపడతాయన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో వాకాడు ఎస్సైగా ఉన్న బొజ్జ నాయక్ ను అడ్డం పెట్టుకొని తమను, తమ కార్యకర్తలను ఇబ్బందుల పాలు చేయడం జరిగిందన్నారు. అనేక అక్రమ కేసులు పెట్టడం జరిగిందన్నారు. ఈ సమావేశం లో టిడిపి మండల అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, టిడిపి నాయకులు కుంచం దయాకర్, పాపారెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి, తీపలపూడి రమణయ్య , కే నందగోపాల్ రెడ్డి, దార సురేష్, పుచ్చూరు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, జనసేన నాయకులు శివకుమార్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు.



## నాణ్యమైన విద్యకు ఎస్‌పీడబ్ల్యు సొంతం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రైవేటు కార్పొరేట్ కళాశాలలకు దీటుగా విద్యార్థులకు న్యాయమైన విద్యను అందించడం శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల సొంతమని ప్రిన్సిపల్ డాక్టర్ భువనేశ్వరి అన్నారు. స్పాట్ అడ్మిషన్లలో భాగంగా శుక్రవారం కళా శాల విచ్చేసిన విద్యార్థులు, తల్లిదండ్రులకు ఆమె టిటిడి కళాశాల విధివిధానాలను వివరించారు. టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీపద్మావతి కళాశాలలో చదివే అవకాశం రావడం అదృష్టంగా భావించాలన్నారు. శ్రీవారి ఆశీస్సులతో క్రమ శిక్షణతో, భక్తి శ్రద్ధలతో విద్యన భ్యసించి ఉన్నత లక్ష్యాలను అదురోహించాలని సూచించారు. కళాశాలలో నిపుణులైన అధ్యాపకులు, నాణ్యమైన విద్య, మౌళిక సదుపాయాలకు కొద వలేదన్నారు. నూతన విద్యార్థులు అవకాశాలను సద్వినియో గం చేసుకుని ఉత్తమ ప్రతిభ కనబరిచి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. శుక్రవారం జరిగిన స్పాట్ అడ్మిషన్లలో సైన్స్ గ్రూప్లలో పూర్తి స్థాయిలో సీట్లు భర్తీ అయ్యాయని, ఆర్ట్స్ గ్రూప్లో మాత్రమే ఖాళీలు ఉన్నాయని తెలిపారు. అలాగే ఎస్వీ బాలుర జూనియర్ కళాశాలలో శుక్రవారం జరిగిన స్పాట్ అడ్మి షన్లలో 91 సీట్లు భర్తీ అయ్యాయని, మరో 177 సీట్లు సైన్స్, ఆర్ట్స్ గ్రూప్లలో ఖాళీలు ఉన్నాయని శనివారం జరిగే స్పాట్ అడ్మిషన్లలో ఖాళీలను భర్తీ చేస్తామని ప్రిన్సిపల్ ప్రకాష్ బాబు తెలిపారు.



## బదిర పాఠశాలలో చిత్రలేఖనం పోటీలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వేమన విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో టీటీడీ బధిర పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ప్రధానంగా ప్లాస్టిక్ వద్దు అనే అంశంపై సీనియర్ విద్యార్థులకు, భూమాతను కాపాడుకుందాం అనే అంశంపై జూనియర్స్కు, జాతీయ జెండా అనే అంశంపై సబ్‌జూనియర్ విద్యార్థులకు మూడు కేటగిరీల లో ఈ పోటీలను నిర్వహించారు. 79వ స్వాతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని ఆగష్టు 15వ తేదీని విజేతలకు బహుమతులు అందించనున్నారు. ఈ పోటీలు పిన్సిపల్ రమణ మూర్తి, వేమన విజ్ఞానకేంద్రం ప్రతినిధి నెల్లూరి మునిలక్ష్మి, బధిరపాఠశాల డ్రాయింగ్ టీచర్ నాగమణి పర్యవేక్షణలో నిర్వహించారు.

## వ్యాలిడేషన్ చట్టాన్ని రద్దు చేయాలి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వ్యాలిడేషన్ చట్టాన్ని రద్దు చేయాలని పోరం ఆఫ్ సివిల్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం హెడ్ పోస్ట్ ఆఫీస్ నుండి గాంధీ విగ్రహాలు నిర్వహించి మనవహారం చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ ఎంసిసి పిఏ పోరం ఇచ్చిన పిలుపుమేరకు దేశవ్యాప్తంగా మానవహారాలు ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 30 నుండి 40 సంవత్సరాలు సర్వీసు చేస్తున్నారు. వీరికి పెన్షన్ సౌకర్యం ఉంది. పెన్షన్ డివిజన్ 10 సంవత్సరాల ఇస్తారన్నారు. ఆ తర్వాత అదే రివిజన్ రావాలన్నారు. ఆ ప్రకారం రాకుండా తమ ఇష్టమంటూ కొత్త చట్టాన్ని పార్లమెంట్ల ప్రవేశపెట్టారన్నారు. పెన్షన్స్ నియమాలు 2025 బిల్లులో చేసిన సవరణలు తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఎనిమిదవ కేంద్ర వేతన సంఘం (సిపిసి) నిబంధనలు తక్షణమే ప్రకటించాలని, చైర్మన్ నామినేట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలవేసి వినతి పత్రం అందించారు. వ్యాలిడేస్ నిబంధనలు మోసపూరితంగా ఉందని వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐడిఆర్‌పిఏ నాయకులు, వి.సుందర్‌నాయుడు, ఏఐబిఎస్ఎన్ఎల్ పిడబ్ల్యూఏ నాయకులు ఏ ఆర్ సౌందర్ రాజన్, ఏఐబిడి పిఏ నాయకులు రవిచంద్రన్, ఏఐబిఆర్ఎఫ్ నాయకుల దేవరాజులు, ఏఐ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ఎస్‌బి సర్దార్, ఏఐబి ఎస్ఎల్ పిడబ్ల్యూఏ నాయకులు రామచంద్రనాయుడు, ఐబిడిఆర్ఎ నుండి ఉమాపతి, నేషనల్ ఫెడరేషన్ పోస్టల్ ఎంప్లాయిస్ నాయకులు కేవి.భాస్కర్, సుకుమార్ పాల్గొన్నారు.



## ప్రజాసేవకులు నీలం సంజీవరెడ్డి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నైతికత, విలువలతో కూడిన నాయకత్వం, నిజాయితీ, ప్రజాసేవకులు నీలం సంజీవరెడ్డి సొంతమని ఆయన నేటి యువతకు మార్గదర్శి అని ఏపీపీ ఎస్సీ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ వెంకట రామి రెడ్డి కొనియాడారు. ఎస్వీయూ రాజనీతి, పాలనాశాస్త్ర విభాగం సహకారంతో అగ్రశ్రీ సంస్థ ఆధ్వర్యంలో వర్సిటీ సెనేట్ హాల్లో శుక్రవారం నీలం సంజీవరెడ్డి 8వ స్మారక ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఏపీ ప్రథమ ముఖ్యమంత్రిగా వ్యవసాయ ఆవశ్యకతను తెలుసుకుని గ్రామీణ, వ్యవసాయ పురోగతికి ప్రాధాన్యతనిచ్చారని తెలిపారు. సర్పంచ్ నుంచి రాష్ట్రపతి వరకు ప్రజాజీవితంలో ఉన్నత ప్రమాణాలకు విలువనిచ్చి సాధారణ జీవితం గడిపిన మహనీయుడన్నారు. ఎస్వీయూ వీసీ అప్పారావు మాట్లాడుతూ డాక్టర్ నీలం సంజీవరెడ్డి దూరదృష్టితో స్థాపించిన ఎస్వీయూ వేల మంది విద్యావేత్తలను, ప్రజానాయకులను తయారు చేసిందన్నారు. రాయలసీమకే తలమానికంగా వర్సిటీ విరాజిల్లుతోందన్నారు. అనంతరం రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ యతిరాజులు మాట్లాడుతూ డాక్టరీనీలం సంజీవరెడ్డి పేరిట స్మారక ఉపన్యాసంతో పాటు రాష్ట్ర పురస్కారాలను ఏర్పాటు చేసి రాష్ట్రానికి, దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రతి ఏటా కార్యక్రమాలను నిర్వహిస్తున్న అగ్రశ్రీ సంస్థకు ఆర్థికంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సహరించాలన్నారు. అనంతరం నీలం సంజీవరెడ్డి రాష్ట్ర పురస్కారాలను అందజేశారు. విశిష్టరత్న పురస్కారాన్ని ఏపీపీఎస్సీ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ వై వెంకట్రామిరెడ్డికి, న్యాయ శిరోమణిని మాజీ న్యాయమూర్తి జస్టిస్ శేషసైనారెడ్డికి, విద్యాశిరోమణిని గీతం వర్సిటీ మాజీ వీసీ దయానంద్‌కు, వైద్యశిరోమణి పురస్కారాన్ని ఆయుర్వేద వైద్యులు డాక్టర్ పూర్ణచంద్‌కు అందజేశారు. డాక్టర్ నీలం సంజీవరెడ్డి రాష్ట్ర పురస్కార గ్రహీతల గౌరవార్థం అగ్రశ్రీ సంస్థ ప్రచురించిన విశేష సంచికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అగ్రశ్రీసంస్థ సంచాలకులు డాక్టర్ సుందరరామ్, ఉపాధ్యక్షుడు సాయి కుమార్, ప్రొఫెసర్ మురళీధర్, మల్లీశ్వరరావు, పలు రాష్ట్రాల ప్రముఖులు హాజరయ్యారు.



## పేద విద్యార్థులకు దాతల సహకారం

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసన పేద విద్యార్థులకు తమ వంతు సహాయసహకారాలు అందించ డం హర్షదాయకమని పెనుమూరులోని దొడ్ల డైరీ ప్లాంట్ మేనేజర్ సుకుమార్ అన్నారు. శుక్రవారం దొడ్ల డైరీ సమీపం లో ఉన్న సి.ఎస్ అగ్రహారంలోని ప్రైమరీ పాఠశాలలో పేద విద్యార్థులకు కార్పొరేట్ సామాజిక బాధ్యత ప్రయత్నాలలో భాగంగా, దొడ్ల డైరీ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పెన్నులు, పెన్సిళ్లు, ఎరేజర్‌లు, స్లేట్‌లు, విరాళంగా మా సంస్థ ద్వారా ఇవ్వడానికి మేము సంతోషిస్తున్నా మన్నారు. విద్య శ్రేయస్సుకు విద్యార్థులు ప్రగతి పట్ల దోహదపడుతోందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ మేనేజర్ సుకుమార్, ప్రొక్యూర్‌మెంట్ రీజినల్ మేనేజర్ రమణారావు, క్వాలిటీ ఇన్చార్జి జనార్ధన్, ఏరియా మేనేజర్ శ్రీనివాసరెడ్డి, హెచ్‌ఆర్ ఇన్చార్జి రవికుమార్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం : ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి 4 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి మూడు లక్షలు రూపాయలు చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అందజేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. మృతి చెందిన కుటుంబీకులను ఆర్థికంగా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీఎం రిలీఫ్‌ఫండ్ పథకం పేరిట వారి కుటుంబాలని ఆదుకుంటున్నారని తెలియజేశారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలియజేశారు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చికిత్సకు ఆర్థిక సహాయం అందిస్తుందని పేర్కొన్నారు.



## మౌని సాహిత్యంపై విమర్శ గ్రంథాల ఆవిష్కరణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూలో డాక్టర్ మౌని సాహిత్యంపై వచ్చిన రెండు విమర్శ గ్రంథాలను శుక్రవారం వీసీ చాంబర్‌లో ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు ఆవిష్కరించారు. వీసీ మాట్లాడుతూ డాక్టర్ మౌని వర్సిటీ తెలుగు విభాగంలో పీహెచ్‌ఏ పట్టా పొంది టీటీడీ ఉద్యోగిగా ఉంటూ ఎన్నో కీర్తనలు రాశారన్నారు. పద్మావతి శ్రీనివాసుల కళ్యాణం ద్విపద కావ్యం రాశారని, ఆ సాహిత్యాన్ని విశ్లేషిస్తూ ప్రముఖ దర్శకుడు అవధాని ఆముదాల మురళీ రాసిన ఈ గ్రంథం పరిశోధకులకు, ఆధ్యాత్మికులకు చక్కగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ భూపతినాయుడు సంస్కృత వర్సిటీ డీన్ ప్రొఫెసర్ దక్షిణమూర్తిశర్మ, ప్రాచ్య పరిశోధన సంస్థ డైరెక్టర్ ప్రొఫసర్ పీసీ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాళ్లు వెంకటేశ్వర్లు, పద్మావతి, శ్రీనివాసులు, ప్రముఖ రచయిత కృష్ణస్వామి, చెన్న కేశవనాయుడు పాల్గొన్నారు.



## మండలానికి విరివిగా గోకులం షెడ్లు

### చల్లా బాబు, రమేష్ రెడ్డిలకు పాడి రైతుల కృతజ్ఞతలు

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** చౌడేపల్లి మండలానికి విరివిగా గోకులంషెడ్లను మంజూరు చేయించారు. పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి, చౌడేపల్లి మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డిల ఆధ్వర్యంలో చౌడేపల్లి మండలానికి 100గోకులం షెడ్లను మంజూరు చేయించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌తో సంప్రదింపులు జరిపి మండలంలో పాడి రైతులను ఆదుకునే నిమిత్తం ఎంత మొత్తంలో మొదటిసారిగా 100 గోకులం షెడ్లు మంజూరు అయినట్లు తెలిసింది. ఈ మేరకు రూ.2.25కోట్లు నిర్మాణానికి మంజూరు కాబడింది. దీంతో మండలంలోని పార్టీ రైతులు చల్లా రామచంద్రారెడ్డి గువ్వల రమేష్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.



## నేడు కేంద్ర సాధికార కమిటీ సభ్యుడి రాక

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** కేంద్ర సాధికార కమిటీ సభ్యుడు చంద్రప్రకాష్ గోయల్ శని, ఆదివారాల్లో జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం సమయంలో విజయవాడ నుండి విమానంలో బయలుదేరి ఉదయం 11.20 గంటలకు తిరుపతి విమానాశ్రయం చేరుకుంటారు అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా చిత్తూరు పట్టణానికి మధ్యాహ్నం ఒంటి గంటకు చిత్తూరుకు చేరుకుంటారు పలమనేరు, టేకుమంద రిజర్వ్ ఫారెస్టుల మీదుగా బెంగళూరు – చెన్నై (గ్రీన్‌ఫీల్డ్) ఎక్స్‌ప్రెస్‌హైవే ఫేస్-2 నిర్మాణం విషయమై ఎదురవుతున్న సమస్యల పై అధికారులతో చర్చిస్తారు. బెంగళూరు చెన్నై ఎక్స్ప్రెస్ హైవే ప్రతి పాదనలో భాగంగా కౌండిన్య వన్యప్రాణుల అభయారణ్యం పరిధిలో వచ్చే అటవీయేతర విస్తరణ తదితర అంశాలను చర్చిస్తారు. రాత్రి చిత్తూరులో విడిది చేస్తారు. ఆదివారం ఉదయం చిత్తూరు నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి తిరుపతికి వెళ్తారని జిల్లా కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.



## మిథున్ రెడ్డి అరెస్టు ప్రభుత్వ పతనానికి నాంది : వైకాపా నిరసన

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్టు ప్రభుత్వ పథకానికి నాంది పలుకుతుందని వైకాపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చౌడేపల్లి జెడ్పిటిసి దామోదర్ రాజు, మండల అధ్యక్షుడు నాగ భూషణ్ రెడ్డిలు అన్నారు. ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టును నిరసిస్తూ మండల వైకాపా ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ నందు వైయస్సార్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. వారు మాట్లాడుతూ మద్యం కుంభకోణం జరిగే అవకాశం లేదని గతంలో ఉన్న మద్యం షాపుల కంటే తక్కువగా మద్యం షాపులు నిర్వహించాలన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేక అక్రమ కేసులకు పాల్పడుతున్నదని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి 13 నెలల పాలనలోనే ప్రజా వ్యతిరేకత ఎక్కువ ఉందన్నారు. మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి సన్నిహితంగా ఉంటున్న ఎంపీ మిథున్ రెడ్డిపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారన్నారు. గతంలో ఎన్నడూ ఈ విధంగా ఉండేవి కాదని నూతనంగా రాజకీయాలు చేస్తూ అందరికీ నేర్పిస్తున్నారని ఇలానే జరిగితే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినట్టు అవుతుందన్నారు. కక్షపూరితమైన రాజకీయాలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు దగ్గర్లోనే బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు రుక్మిణమ్మ, అంజిబాబు, మిద్దింటి శంకర్ నారాయణ, మిద్దింటి కిషోర్ కుమార్, కళ్యాణ్ భరత్, నరసింహ యాదవ్, సుధాకర్ రెడ్డి, హరీష్ రాయల్, పవన్ రాయల్, శ్రీరాములు, శ్రీరామ్ అరుణ్, మండలంలోని వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అత్యుత్తమ సేవలు అందించినప్పుడే సమాజంలో డాక్టర్లు దేవునితో సమానం

**– డాక్టర్లు నూతన టెక్నాలజీని అంది పుచ్చుకొని ముందుకు వెళ్ళాలి : త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి**

**– అలుమని అసోసియేషన్ నెట్వర్క్ వారు ప్రతి కాలేజీకు వెన్నుముక లాంటివారు జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** డాక్టర్లు నూతన టెక్నాలజీని అంది పుచ్చుకొని ముందుకు వెళ్లాలని, తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాల అసోసియేషన్ కార్యక్రమంలో పాల్గొనడం నాకు చాలా సంతోషంగా ఉందని త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. శుక్రవారం తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాల అసోసియేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అసోసియేషన్ ఆర్గనైజింగ్ కమిటీ చైర్ పర్సన్ రాయపు రమేష్ బాబు, ఎస్వీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ రవి ప్రభు తో ముఖ్య అతిథిగా పాల్గొన్న త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి, జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్రిపుర రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ డాక్టర్లు నూతన టెక్నాలజీని అంది పుచ్చుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. కరోనా సమయంలో అందరము ప్రత్యక్షంగా పాల్గొనలేని పరిస్థితిలో వెబినార్ ద్వారా అందరం కలవడం జరిగిందని, రీసెర్చ్ చేసిన తమ పరిశోధనాత్మక పత్రాలను ప్రత్యక్షంగా వారికి సమయం కలిగినప్పుడు వెబినార్ ద్వారా ప్రత్యక్షంగా సమావేశం అయినట్లు సృష్టించి భాగస్వామ్యం అయినా ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. వైద్యరంగం అంటేనే వెలుగు చీకటి రెండు ఉంటాయనీ, మనం వైద్య రంగంలో సమాజంనూటికి నూరు శాతం విశ్వాస పొందలేక పోయిన అత్యుత్తమ సేవలను అవసరమైనప్పుడు వారికి అందించినప్పుడు వారి దృష్టిలో డాక్టర్లు దేవునితో సమానం అవుతారని అని తెలిపారు. డాక్టర్ అంటే దేవునితో సమానం అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అలుమని అసోసియేషన్ నెట్వర్క్ వారు ప్రతి కాలేజ్ కు వెన్నుఎముక లాగా గొప్ప సహకారం అందిస్తారని తానూ చదువుకున్న ఆంధ్ర కాలేజ్ కు కూడా మంచి సహకారం అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్సీ సుపాయి సుబ్రహ్మణ్యం , టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్, అలమని అసోసియేషన్ ఆర్గనైజింగ్ కమిటీ చైర్ పర్సన్ ప్రెసిడెంట్ రాయపు రమేష్ బాబు, ఎస్ వి మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ రవి ప్రభు, రుయా హాస్పిటల్ సూపర్డెంట్ రాధ, మెటర్నిటీ హాస్పిటల్స్ సూపర్డెంట్ పార్థసారథి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు : కమిషనర్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** వార్డుల్లో నీటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కమిషనర్ శంకరాయగుంట, అంబేద్కర్ నగర్, అశోకపురం, 30వ వార్డు టాప్ లైన్ ప్రాంతాల్లో పర్యటించారు. శంకరాయకుంట పుట్ట వీధిలో స్థానికులతో మాట్లాడారు. నీటికి ఇబ్బందిగా ఉందని స్థానికలు తెలుపగా.. నీటి సమస్య పరిష్కారంపై ఇంజనీరింగ్ అధికారాలతో చర్చించారు. బోరు వేసేందుకు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. స్థానికంగా ఉన్న వాటర్ ట్యాంక్ చుట్టూ ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం అంబేద్కర్ కాలనీలో పైప్ లైన్లను, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. 30వ వార్డు టాప్ లైన్లో నీటి సంపును పరిశీలించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో నీటి సరఫరాపై అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు పరిశీలించి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా లోకేష్, ఏఈ లోకేష్, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.





# ఆటో మ్యుటేషన్‌పై అవగాహన పెంచుకోండి

**– కమిషనర్ పి నరసింహ ప్రసాద్**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఆటో మ్యుటేషన్ విధానాన్ని అమలు చేస్తోందని, ఈ విషయంపై అవగాహన పెంచుకోవాలని జిల్లా రిజిస్ట్రార్ వెంకట రమణ మూర్తి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఆగస్టు 1 నుండి అమలు చేయనున్న ఆటో మ్యుటేషన్ విధానానంపై కమిషనర్ పి నరసింహ ప్రసాద్ తో కలిసి శుక్రవారం చిత్తూరు గిరింపేటలోని రిజిస్ట్రార్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులు, డాక్యుమెంట్ రైటర్లు, రిజిస్ట్రేషన్ అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రిజిస్ట్రార్, కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇల్లు, ఫ్లాట్లు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కాగానే.. యజమాని పేరుతో ఆస్తి బదలాయింపు ప్రక్రియ ఆటోమెటిగ్గా జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కాగానే వివరాలు ఆన్ లైన్ ద్వారా కార్పొరేషన్ అధికారులకు పంపడం జరుగుతుందన్నారు. ఈ విధానం పై అవగాహన పెంచుకొని దస్త్రాలు జాగ్రత్తగా పూర్తి చేయాలన్నారు. కొత్త విధానంలో ఆస్తి పన్ను, ఇతర బకాయిలు పూర్తిగా చెల్లిస్తేనే రిజిస్ట్రేషన్ సాధ్యమవుతుందన్నారు. ఈ నూతన విధానంపై పూర్తిస్థాయి అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వో గోపాలకృష్ణ వర్మ, సబ్ రిజిస్ట్రార్‌లు, ఆర్ఐ అమరనాథ్ రెడ్డి, రిజిస్ట్రేషన్ అధికారులు, డాక్యుమెంట్ రైటర్లు పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆర్పిబిఎస్ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పీఎం సూర్య ఘర్ సోలార్ ప్లాంట్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ సోలార్ ప్లాంట్ ప్రభుత్వ పాఠశాలకు ఉచితంగా అందజేసిన చెన్నై ఎనామస్ పవర్ ప్రాజెక్ట్ పరిశ్రమ యొక్క యాజమాన్యానికి అను ధన్యవాదాలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ బిల్లుల నుంచి ప్రజలు ఉపశమనం పొందేందుకు ప్రవేశపెట్టిన పీఎం సూర్యఘర్ పథకం యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. నియోజకవర్గంలో ప్రజలందరూ ఈపథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంగళవారం నుంచి శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పీఎం సూర్యఘర్ ఆన్లైన్ నమోదు కేంద్రం ఏర్పాటు చేస్తామని, లబ్ధిదారులు ఈ ఆన్లైన్ కేంద్రంలో పిఎం సూర్య ఘర్ ను ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు.




# కరుణించు గోవిందా..

## నేటితో ముగినున్న టిటిడి కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఏడుకొండలవాడా వెంకటేశ్వర స్వామి మా బిడ్డకి ఎలాగైనా సీటు వచ్చే విధంగా కరుణించి గోవిందా అంటూ తల్లిదండ్రులు తమ పిల్లల కోసం శ్రీవారిని వేడుకున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి టీటీడీ జూనియర్ కళాశాలల్లో మూడుసార్లు కౌన్సిలింగ్ నిర్వహించి సీట్లు కేటాయించారు. మిగిలిన సీట్లకు శుక్రవారం స్పాట్ అడ్మిషన్లు చేపట్టారు. రెండు రోజుల పాటు కొనసాగనున్న స్పాట్ ప్రవేశాల కోసం రాయలసీమలోని పలు జిల్లాల నుంచి వ్యయ ప్రయాసలతో వందల మంది విద్యార్థులు తల్లిదండ్రులతో సహా స్పాట్ అడ్మిషన్లకు హాజరయ్యారు. ఇందులో భాగంగా శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో ఉదయం 7గంటల నుంచి సుదూర ప్రాంతాల నుంచి రైలు, బస్సులలో విద్యార్థులు కళాశాలకు చేరుకున్నారు. ఉదయం 8 నుంచి 1గంట వరకు 600పైన ఉన్న అభ్యర్థులకు మెరిట్ జాబితా ద్వారా సీట్లు కేటాయించారు. అలాగే 550 లోపు అభ్యర్థులకు మధ్యాహ్నం 2 నుంచి, ఆరు గంటల వరకు సీట్లు కేటాయించారు. శనివారం 450 మార్కులు లోపు విద్యార్థులకు ఉదయం సీట్లు కేటాయించనున్నారు. అలాగే 400కు పైగా వచ్చిన అభ్యర్థులకు కౌన్సిలింగ్ ద్వారా సీట్లు కేటాయిస్తూ అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగనుంది. ఉదయం వచ్చిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు తమ బిడ్డకు సీటు రావాలని ఏం చేయాలో తెలియక కళాశాల బయట అటు ఇటు తిరిగారు. మరి కొందరు కళాశాల ఎదుట ఉన్న చెట్లు చాటున నిరీక్షిస్తూ తమ బిడ్డకే సిటీ రావాలని దేవున్ని ప్రార్థించారు. కాగా కళాశాల అధికారులు మాత్రం స్పాట్ తేదీలను స్పష్టంగా ప్రకటించినా తెలియక ముందుగా కళాశాలకు సుదూర ప్రాంతాల నుంచి విచ్చేయడంతో ఆ పరిస్థితి నెలకొంది.

# సీనియర్ సిటిజన్ల పోషణ, సంక్షేమ చట్టం బలోపేతం చేయాలి

**– పార్లమెంటులో ప్రైవేటు మెంబర్ బిల్లు ప్రవేశ పెట్టిన ఎంపి మద్దిల గురుమూర్తి**



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** భారతదేశంలో వృద్ధుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో వారికి మరింత మెరుగైన జీవితాన్ని అందించాల్సిన ఆవశ్యకత గుర్తించిన తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి తల్లిదండ్రులు, వృద్ధుల సంక్షేమం కోసం ఉద్దేశించిన 2007 నాటి చట్టాన్ని మరింత బలోపేతం చేయడానికి పలు సవరణలు సూచిస్తూ శుక్రవారం పార్లమెంటులో ప్రైవేట్ మెంబరు బిల్లు ప్రవేశ పెట్టారు. బిల్లులోని ప్రధాన సవరణలు పరిశీలించినట్లయితే ఇప్పటి చట్టం లోని సెక్షన్ 2లో "సాధారణ జీవితం" అనే పదం ఉందని దాని స్థానంలో "గౌరవప్రదమైన జీవితం" అనే కొత్త నిర్వచనాన్ని సూచించారు. "గౌరవప్రదమైన జీవితం" నిర్వచనాన్ని వివరిస్తూ వృద్ధులు గౌరవంతో, స్వేచ్ఛతో, ఆత్మాభిమానంతో జీవించడానికి అవసరమైన ఆహారం, దుస్తులు, ఆశ్రయం, ఆరోగ్య రక్షణ తోపాటు సమాజంలో భాగస్వామ్యం లభించాలని పేర్కొన్నారు. దోపిడీ, నిర్లక్ష్యం, దుర్వినియోగం లేకుండా శారీరక, మానసిక, సామాజిక శ్రేయస్సుతో జీవించే స్వేచ్ఛ ఇందులో భాగమని సూచించారు. వృద్ధులకు కేవలం కనీస అవసరాలు మాత్రమే కాకుండా, వారి గౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని పెంపొందించే విధంగా వారి జీవితం ఉండాలని అందు కోసం ఈ సవరణ అవసరమని తెలిపారు.

ఇప్పటి చట్టం సెక్షన్ 9లో గరిష్ట నెలవారీ పోషణ భత్యం రూ.10,000 మాత్రమే ఉండగా ఇది అన్ని సందర్భాల్లో సరిపోకపోవచ్చని అందువలన ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి ప్రతి కేసును విడిగా పరిశీలించి, పోషణ భత్యాన్ని నిర్ణయించాలని, ఇందుకోసం తల్లిదండ్రులు లేదా సీనియర్ సిటిజన్ల జీవన ప్రమాణం మరియు ఆదాయం, పిల్లల సంపాదన సామర్థ్యాన్ని బట్టి, సీనియర్ సిటిజన్ల అవసరాలను ప్రభావితం చేసే ఇతర ముఖ్యమైన విషయాలని పరిశీలించి నిర్ణయం తీసుకునేలా సవరణను సూచించారు. ఈ సవరణ వలన సరళమైన విధానం, వృద్ధులకి అవసరాలకు తగిన విధంగా ఆర్థిక సహాయం లభిస్తుందని తెలిపారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న నటుడు సత్యం రాజేష్

**తిరుమల, మేజర్ న్యూస్:** కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని సినీ నటుడు సత్యం రాజేష్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం వీఐపీ విరామ సమయంలో నటుడు సత్యం రాజేష్ శ్రీవారిని దర్శించుకున్నారు .దర్శన అనంతరం ఆయనకు ఆలయ అధికారులు రంగనాయక మండపంలో వేదపండితులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల సత్యం రాజేష్ పలువురు అభిమానులు భక్తులు ఫోటోలు తీసుకున్నారు.





# టీటీడీకి రూ.20 లక్షలు విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుపతికి చెందిన ఎల్వీ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ పి.సి.రాయల్ శుక్రవారం శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించారు. అదేవిధంగా బెంగుళూరుకు చెందిన సుకుమార్ అనే భక్తుడు బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని (స్విమ్స్) పథకానికి రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాతలు తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో కార్యాలయంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరికి విరాళం డీడీలను అందజేశారు. ఈ సందర్భంగా దాతలను అదనపు ఈవో అభినందించారు.

# తుడా నిధులతో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాలు అభివృద్ధి

**- ఎమ్మెల్యే బొజ్జలతో కలిసి తుడా చైర్మన్ శ్రీకాళహస్తి పట్టణం పరిశీలన**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తిరుపతి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి శుక్రవారం శ్రీకాళహస్తి పట్టణంలో పలు ప్రాంతాలలో పరిశీలించారు, తిరుపతి తుడా నిధులతో శ్రీకాళహస్తి నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలంటా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తుడా చైర్మన్ ను నిధులను మంజూరు చేయవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తుడా నిధులతో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పలు ప్రాంతాలను అభివృద్ధి అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి పరిసర ప్రాంతాలను



అభివృద్ధిపరిచే విధంగా కార్యాచరణ త్వరలోనే చేపట్టనున్నామని, నేడు తూడా చైర్మన్ డాలర్ దివాకర్ తో కలిసి శ్రీకాళహస్తి ప్రాంతాలను పరిశీలించామని, నియోజకవర్గంలో పలు ప్రాంతాలను అభివృద్ధి పరిచేందుకు నిధులు మంజూరు చేస్తానని తుడా చైర్మన్ తెలియజేయడం సంతోషంగా ఉందంటూ ఆనందం వ్యక్తం చేశారు, తుడా నిధులు మంజూరు చేస్తే శ్రీకాళహస్తి పట్టణాన్ని పలు అభివృద్ధి కార్యక్రమాలతో నియోజకవర్గం నూతనంగా రూపుదిద్దుతా మని తెలియజేశారు. తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ నేడు శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి పట్టణంలో పలు ప్రాంతాలను పరిశీలించామని, ఆయా ప్రాంతాలు ఏవిధంగా అభివృద్ధి పరచాలో సంబంధిత అధికారులతో విషయాలను తెలుసుకున్న మని, త్వరలోనే తుడా నిధులు మంజూరు చేసి తుడా 80 శాతం నిధులు శ్రీకాళహస్తి మున్సిపాలిటీ 20 శాతం నిధులతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టే విధంగా కార్యాచరణ చేపట్టనునామని తెలియజేశారు.. కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసేటప్పుడు కొన్ని అవకతవకలు వస్తాయని వాటిని తను పట్టించుకోనని నియోజకవర్గం అభివృద్ధి పరచడమే తన లక్ష్యంగా కార్యాచరణ చేపడతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్వీయూలో అనవసర ఫ్లెక్సీలు పెడితే చర్యలు తప్పవు

**- వీసీ సీహెచ్ అప్పారావు హెచ్చరిక**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూలో విద్యా సమాచారంతో కూడిన ఫ్లెక్సీలు తప్ప ఇతర అనవసర ఫ్లెక్సీలు ఉంచితే కఠిన చర్యలు తీసుకుంటామని వీసీ సీహెచ్ అప్పారావు హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం రిజిస్ట్రార్ భూపతినాయుడు వీసీ ఉత్తర్వులను ఆమోదిస్తూ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కాలంలో విశ్వవిద్యాలయంలో విద్యా వాతావరణాన్ని కలుషితం చేసే విధంగా ఫ్లెక్సీల సంస్కృతి పెరగడం బాధకరమన్నారు. వీటితో విద్యార్థులు అసౌకర్యానికి గురవుతున్నారని, బయటనుంచి వచ్చే సైంటిస్టులు, మేధావులు వర్సిటీ వైపు వింతగా చూస్తున్నారని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయంలో ఇలాంటి వాటిని అనుమతించబోమని ప్రకటించారు. విద్యార్థులు, ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకుని విశ్వవిద్యాలయంలో విద్యావాతారణాన్ని కాపాడాలని సూచించారు.

## మల్లానూరు ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం

**- అభివృద్ధి పనులకు కడా అభివృద్ధి నిధి నుంచి తక్షణ సహాయం కింద రూ.50 లక్షలు మంజూరు : కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** మల్లానూరు ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని శుక్రవారం పర్యటనలో కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు.కుప్పం మండల పరిధిలో మల్లానూరు పంచాయతి కేంద్రంలో..కడా పిడి వికాస్ మర్మత్ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో బాగంగా మొదటగా సచివాలయం అధికారులతో, స్థానిక నాయకులతో సమావేశం అయ్యి చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాలు పై చర్చించారు. అనంతరం బస్సు షెల్టర్ ఏర్పాటు చేయనున్న స్థలాన్ని పరిశీలించారు. తరువాత సచివాలయం నుండి ప్రధాన రహదారి మీదుగా చెరువు కట్ట, అండర్ రైల్వే బ్రిడ్జిని పరిశీలించారు. అన్న క్యాంటిన్ ఏర్పాటు చేయు స్థలాన్ని, జూనియర్ కాలేజి నిర్మాణం నకు స్థలాన్ని సూచించారు. స్థానిక ప్రైమరిహెల్త్ సెంటర్ ను తనిఖీ చేసి, పైలెట్ ప్రాజెక్టు కింద ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇటీవల కుప్పంలో ప్రవేశపెట్టిన టాటా వారి సహకారంతో నిర్వహిస్తున్న డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సైకిల్స్ ను లబ్దిదారులకు పంపిణీ చేసారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మల్లానూరు కేంద్రంను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని, మల్లానూరులో చేపట్టే అభివృద్ధి పనులకు, కడా అభివృద్ధి నిధి నుంచి తక్షణ సహాయం క్రింద 50 లక్షలను మంజూరు చేస్తామని చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, కుప్పం మండల పార్టీ అధ్యక్షులు ప్రేమకుమార్, టిటిడి బోర్డు సభ్యులు శాంతారాం,కడా మెంబర్ రామచంద్ర, నాయకులు సాంబశివం, నడుమూరు సర్పంచ్ సంతోష్, మణి, సింగిల్ విండో అన్నాదొరై, దామోదర్, సంజీవి, మోహన్, వళ్లియప్ప, రమేష్, విభూషణ్ , వెంకటప్ప, చంద్ర, నాగార్జున, వెంకటేష్, రాజ్ కుమార్, ప్రకాష్, తులసి, గణేశ్, సుధాకర్, కలైశెల్వం, పువి, శంకర్, గుణ, సాము, మంజు, ఆర్ముగం, మొదలైన వారు పాల్గొన్నారు.

## విదేశీ మెడికల్ గ్రాడ్యుయేట్ల ఇంటర్న్‌షిప్ సమస్యపై లోక్‌సభలో ప్రశ్నించిన ఎంపి గురుమూర్తి

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో విదేశీ మెడికల్ గ్రాడ్యుయేట్లు ఎదుర్కొంటున్న ఇంటర్న్‌షిప్ సమస్యల గురించి తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి పార్లమెంటులో ప్రశ్నించారు. ఇదే సమస్యపై గతంలో కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసిన ఎంపి శుక్రవారం మరోసారి పార్లమెంటు ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళారు.



ఆంధ్రప్రదేశ్‌లో విదేశీ మెడికల్ గ్రాడ్యుయేట్లు తప్పనిసరిగా మూడేళ్ల కోర్సు చేయాలని నిబంధన ఉందని కేంద్ర ప్రభుత్వానికి తెలుసా, ఈ నిబంధన ఇతర రాష్ట్రాలలో ఉన్న ఇంటర్న్‌షిప్ వ్యవధి, స్టైపెండ్‌కు భిన్నంగా ఉన్నాయా, ఆంధ్రప్రదేశ్‌తో సహా ఇతర రాష్ట్రాలలో ఇంటర్న్‌షిప్ పరిస్థితులలో వ్యత్యాసాలకు కారణాలు ఏమిటి, జాతీయ వైద్య కమిషన్ మార్గదర్శకాల ప్రకారం, అన్ని రాష్ట్రాలలో ఇంటర్న్‌షిప్ వ్యవధిలో ఒకటే నిబంధన ఉండేలా కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంది, ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం జోక్యం చేసుకుంటుందా, అలా అయితే వివరాలు తెలుపగలరు అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ సమాధానం ఇచ్చారు. విదేశీ వైద్య గ్రాడ్యుయేట్లు భారతదేశంలో వైద్యం చేయడానికి లైసెన్స్ లేదా పర్మనెంట్ రిజిస్ట్రేషన్ పొందడానికి నేషనల్ మెడికల్ కమిషన్ 2021లో జారీ చేసిన నిబంధనలు వర్తిస్తాయని తెలిపారు. ఈ నియమాలు దేశవ్యాప్తంగా విదేశీ వైద్య గ్రాడ్యుయేట్లు అందరికీ ఒకేలా వర్తిస్తాయని పేర్కొన్నారు. కంపల్సరీ రొటేటింగ్ మెడికల్ ఇంటర్న్‌షిప్ కు సంబంధించిన నియమాలను నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనలు 2021ని అనుసరించి నిర్వహించబడతాయని తెలిపారు. కోవిడ్-19 మహమ్మారి, యుద్ధాలు వంటి పరిస్థితుల వలన విద్యను అభ్యసించడంలో వచ్చిన అడ్డంకులను దృష్టిలో ఉంచుకుని, నేషనల్ మెడికల్ కమిషన్ 2023 డిసెంబర్ 7న, 2024 జూన్ 19న పబ్లిక్ నోటీసుల ద్వారా కొన్ని మార్గదర్శకాలను జారీ చేసిందని తెలియజేసారు. నేషనల్ మెడికల్ కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలు గురించి వివరిస్తూ.. విదేశాలలో వైద్య, విద్యను అభ్యసిస్తూ చివరి సంవత్సరంలో బ్రేక్ వచ్చి, ఆన్‌లైన్ ద్వారా కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు 1 సంవత్సరం క్లినికల్ క్లర్క్ షిప్ చేయాలి. ఆ తర్వాత వైద్య కళాశాల నుండి లేదా గుర్తింపు పొందిన సంస్థలో 1 సంవత్సరం కంపల్సరీ రొటేటింగ్ మెడికల్ ఇంటర్న్‌షిప్ చేయాలని పేర్కొన్నారు. చివరి సంవత్సరానికి ముందు సంవత్సరంలో బ్రేక్ వచ్చి, ఆన్‌లైన్ ద్వారా కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు 2 సంవత్సరాల క్లినికల్ క్లర్క్ షిప్ చేయాలి. ఆ తర్వాత 1 సంవత్సరం కంపల్సరీ రొటేటింగ్ మెడికల్ ఇంటర్న్‌షిప్ చేయాలని తెలిపారు. ఆన్‌లైన్ క్లాసులకు బదులుగా నేరుగా హాజరై, సరిపడా ప్రాక్టికల్ శిక్షణ పొంది, పూర్తి కోర్సు ఉత్తీర్ణులైన విద్యార్థులు 1 సంవత్సరం కంపల్సరీ రొటేటింగ్ మెడికల్ ఇంటర్న్‌షిప్ పూర్తయిన తర్వాత పర్మనెంట్ రిజిస్ట్రేషన్‌కు అర్హులని తెలియజేసారు. నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనలు దేశవ్యాప్తంగా ఒకే విధంగా ఉండేలా రూపొందించబడ్డాయని, వీటి విషయంలో రాష్ట్రాలు వేర్వేరు నిర్ణయాలు తీసుకునే అవకాశం లేదని కేంద్రం ప్రభుత్వం స్పష్టంగా చెప్పినట్లుగా కేంద్ర మంత్రి పేర్కొన్నారు.



## సిఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

**తిరుపతి రూరల్ మేజర్‌న్యూస్:** సీఎం ఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తన నివా సంలో అందచేశారు. 20వ డివిజన్ పరిధిలోను ఎంఆర్ పల్లి కి చెందిన ఇ.పుష్యమికి రూ.3 లక్షల 39 వేల 154 రూపాయల చెక్‌ను ఎమ్మెల్యే అందించారు. అలాగే 44వ డివిజన్ పరిధిలోని మధురానగర్‌కు చెందిన ఏ.లలిత కు 41వేల 112రూపాయల చెక్ ను ఎమ్మెల్యే అందించారు. అనారోగ్యపాలైన కుటుంబాలను ఆర్థికంగా అదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద కొడుకుగా అందుకుంటున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రవి, మునిప్రకాష్ పాల్గొన్నారు.

## ఏపీ మంత్రి నిమ్మలను కలిసిన బి మురళి రాయల్

**రేణిగుంట మేజర్‌న్యూస్:** జిల్లా పర్యటన నిమిత్తం విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, రేణిగుంట మురళి రాయల్. ఆయనకు పుష్పగుచ్చం అందించి దుశాలువతో సత్కరించారు.



## ఆటోను దొంగలించిన నిందితుడు అరెస్ట్

**ఆటో స్వాధీనం...**

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్ :** దుర్వ్యసనాలకు, జల్సాలకు అలవాటు పడి దొంగలించిన ఆటోను ఈస్ట్ సిఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది శుక్రవారం స్వాధీనం చేసుకోవడంతో పాటు నిందితుడు పత్తి ఆదర్శ ను అరెస్టు చేశారు. ఈస్ట్ సీఐ శ్రీనివాసులు కథనం మేరకు వివరాలు ఇలా.. తిరుపతి రూరల్ మండలం తన పల్లి ఇందిరమ్మ గృహాలలో నివాసం ఉండే 22 సంవత్సరాల ఆదర్శ్ చెడు అలవాట్లకు, మద్యానికి బానిస కావడంతో డబ్బుల కోసం కొర్లగుంట మారుతీనగర్‌లో నివాసముంటున్న శేషాద్రి రాజుకు చెందిన ఆటోను ఆదర్శ ఈనెల 21వ తేదీన దొంగలించాడు. ఆటోను రేణిగుంటలో అమ్మే ప్రయత్నం చేసిన ప్రయత్నం ఫలించకపోవడంతో రెండు మూడు రోజులు రేణిగుంట పరిసర ప్రాంతాలలో ఆటో నడుపుకుంటూ ఎట్టకేలకు తిరిగి శుక్రవారం చింతల చేను సమీపంలో ఆటోను దాచిపెడదామని వచ్చి ఈస్ట్ పోలీసులకు దొరికిపోయాడు. ఈ మేరకు సీఐ నేతృత్వంలో ఎస్సై హేమాద్రి కేసు నమోదు చేసి నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.



## ఈ నెల 6 నుండి తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో విశేష ఉత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆగస్టు 1న స్వాతి నక్షత్రంను పురస్కరించుకుని శ్రీ గోవిందరాజస్వామివారు అహోబిలం మఠానికి ఊరేగింపుగా తీసుకువచ్చి ఆస్థానం నిర్వహిస్తారు. అనంతరం స్వామివారు ఆలయ నాలుగు మాడ వీధులలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఆగస్టు 6న తులసీ మహత్యం ఉత్సవం సందర్భంగా ఉదయం శ్రీ గోవిందరాజ స్వామివారు గరుడ వాహనంపై భక్తులను కటాక్షించనున్నారు. ఆగస్టు 8వ తేదీ వరలక్ష్మీ వ్రతం ఆగస్టు 08, 15, 22, 29 తేదీల్లో శుక్రవారాల్లో సాయంత్రం 6 గంటలకు శ్రీ ఆండాళ్ అమ్మవారిని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు.ఆగస్టు 9న శ్రావణ ఉపకర్మ సందర్భంగా ఉదయం శ్రీగోవిందరాజస్వామివారు, శ్రీ కృష్ణ స్వామివారిని కపిలతీర్థంలోని ఆళ్వార్‌తీర్థంకు ఊరేగింపుగా తీసుకువెళ్ళి, స్నపన తిరుమంజనం, ఆస్థానం నిర్వహిస్తారు. అనంతరం సాయంత్రం శ్రీ భూ సమేత గోవిందరాజస్వామివారు ఆర్.ఎస్. మాడ వీధిలోని శ్రీ వైఖానసాచార్యులు ఆలయంలో ఆస్థానం నిర్వహిస్తారు.ఆగస్టు 16న గోకులాష్టమి సందర్భంగా సాయంత్రం శ్రీ కృష్ణ స్వామివారికి అభిషేకం, అనంతరం బంగారు వాకిలి చెంత పురాణ ప్రవచనం, గోకులాష్టమి ఆస్థానం నిర్వహిస్తారు.ఆగస్టు 17న రోహిణి నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు రుక్మిణి, సత్యభామ సమేత శ్రీపార్థసారధిస్వామివారు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు.ఆగస్టు 19న చిన్న వీధి ఉట్లోత్సవం, ఆగస్టు 20న పెద్ద వీధి ఉట్లోత్సవం నిర్వహించనున్నారు. ఆగస్టు 25న ఉత్తర నక్షత్రం సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామి వారు మాడ వీధులలో విహరిస్తారు.

## సుపరిపాలనలో కూటమి ప్రభుత్వం కొత్త చరిత్ర సృష్టించబోతుంది



**కుప్పం, మేజర్‌న్యూస్:** సుపరిపాలనలో కూటమి ప్రభుత్వం కొత్త చరిత్ర సృష్టించబోతుందని సూపర్ సిక్స్ పథకాల హామీని నెరవేర్చడంతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజకుమార్,టీటీడీ బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం, ప్రతాప్ లు తెలిపారు. శుక్రవారం కుప్పం మున్సిపల్ పరిధిలోని 7 వార్డు వడ్డిపల్లి పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది పూర్తి కావడతో ప్రభుత్వం అమలు చేసిన వివిధ పథకాలను ఇంటింటికీ వెల్లి ప్రజలకు రాజకుమార్ వైద్యం శాంతారాంలు వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎన్టీఆర్ భరోసా పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాల అమలు త్వరలో జరుగుతుందని,ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు.సూపర్ సిక్స్ పథకాల హామీని నెరవేర్చడంతో పాటు రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని వారు తెలిపారు.సీ.ఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు సారధ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ఏపీ కొత్త చరిత్ర సృష్టిస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రతాప్, యూనిట్ ఇంచార్జ్ మాణిక్యం, కౌన్సిలర్ అభ్యర్థి రాజేష్ , గోపి, షణ్ముగం, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఏడాది సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమం



**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని కుప్పిగానపల్లి పంచాయతీలో మండల అధ్యక్షులు బాబు నాడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికీ తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గురించి ప్రజలకు . భవిష్యత్తులో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై వివరిస్తూ. అభివృద్ధి పనులపై ప్రజలు సంతృప్తిగా ఉన్నార లేదా అని అడిగి తెలుసుకున్నామన్నారు. తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు నా దృష్టికి తీసుకువచ్చారనీ. ఆయా సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెల్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకుల బెట్టప్ప నాయుడు, రమేష్, రామచంద్ర పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రీజినల్ కో - ఆర్డినేటర్‌ని కలిసిన కిలివేటి, కామిరెడ్డి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్‌గా నియమితులైన శ్రీ కారుమూరు వెంకట నాగేశ్వరరావును మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ నెల్లూరులోని వైసీపీ జిల్లా కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా వారిని సత్కరించి అభినందనలు తెలియచేసారు. అనంతరం నియోజకవర్గంలోని పలు విషయాలను వారితో చర్చించారు.

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రణాళిక అవసరం

**- గ్రామ అధికార పునరుద్ధరణ కార్యక్రమంలో ఎంపీడీవో త్రివిక్రమరావు**



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ముందస్తు ప్రణాళికలు అవసరమని తిరుపతి జిల్లా సత్యవేడు ఎంపీడీవో త్రివిక్రమరావు అన్నారు.శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ అధికార పునరుద్ధరణ ప్రణాళికలపై వెలుగు ఏపిఎం డాక్టర్ డాంగే యాదవ్ అధ్యక్షతన సంఘ మిత్రలకు,వివో లీడర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో త్రివిక్రమరావు మాట్లాడుతూ గ్రామ స్థితిస్థాపకత కార్యక్రమం ఆయా ప్రాంతాల అభివృద్ధితో పాటు సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధం చేసే కార్యక్రమం అన్నారు. ఇది పర్యావరణ, ఆర్థిక,సామాజిక వ్యవస్థలను సమతుల్యం చేయడంపై దృష్టి పెడుతుంది అన్నారు. అందువల్ల డ్వాక్రా మహిళల అవసరాలు గుర్తించి దానికి తగ్గట్టు ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు.వెలుగు ఏపిఎం డాక్టర్ డాంగే యాదవ్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆర్థిక,జీవనోపాధి ప్రణాళికలను రూపొందించాలన్నారు. ఇందుకు తగ్గట్టు గ్రామస్థాయిలో ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. గ్రామ అభివృద్ధి కోసం పనిచేసే వివిధ సంస్థలతో కలిసి పని చేయాల్సి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వెలుగు కోఆర్డినేటర్లు శివకుమార్, మధుసూదన్,మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు కోటీశ్వరి, ఉష, మంజుల,అకౌంటెంట్ కాంచన, పలువురు సంఘమిత్రలు తదితరులు పాల్గొన్నారు.

## తలనీలాల వేలం పాట వాయిదా

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో ఆడికత్తికి సంబంధించి భక్తులు సమర్పించే తలనీలాలకు శుక్రవారం వేలంపాట నిర్వహించగా ఈ వేలం పాటలో పాటదారులు రాకపోవడంతో వాయిదా వేసినట్లు ఆలయ కార్యనిర్వకధికారి కృష్ణ నాయక్ తెలిపారు.

## సొంత గడ్డకు సేవ చేయాలనే తపనతో రాజకీయాలకు వచ్చా-ఎమ్మెల్యే థామస్

**-తన పీఏ పై అసత్య ఆరోపణలు తగదు**
**- ఆరోపణలను రుజువు చేస్తే చర్యలు తీసుకుంటా**
**- విలువలతో కూడిన రాజకీయాలు చేయాలని హితబోధ**
**- నేను పట్టిందంతా బంగారమే**



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** తన సొంత గడ్డ అయినా గంగాధర నెల్లూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న సదుద్దేశంతో తాను రాజకీయాల్లోకి వచ్చానని గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో గత 30 సంవత్సరాలుగా టీడీపీ గెలవలేదని, అటువంటి తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలన్నా ఉద్దేశంతో తాను రాత్రింబవళ్లు ప్రతి ఇల్లు తిరిగి ప్రజల మనసును గెలుచుకుని పార్టీని గెలిపించుకున్నానన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో తాను రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని తపనతో ఉన్నప్పటికీ కొంతమంది గిట్టని వారు తనపై, తన పీఏ పై అసత్య ఆరోపణలను చేయడం తగదన్నారు. తన పిఏ చంద్రశేఖర్, వ్యక్తిగత పీఏ హరీష్ లు అవనీతికి పాల్పడే వ్యక్తులు కాదని, కొంతమంది వారి స్వలాభాల కోసం పనులు చేయలేదన్న అక్కసుతో చంద్రశేఖర్ పై ఆరోపణలు చేస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. గ్రీవెన్స్ సెల్ లో వచ్చిన ప్రతి అర్జీని పీఏ పరిశీలించి తన దృష్టికి తీసుకువస్తున్నారని, ప్రతి అర్జీని తాను నిశితంగా పరిశీలించి ఫైల్ చేయడం, అత్యవసర అర్జీలను సత్వర పరిష్కార మార్గాలకు జిల్లా ఉన్నతాధికారులకు చేరవేస్తారన్నారు. తాను గంగాధర నెల్లూరు నియోజక వర్గాన్ని అభివృద్ధి బాటలో పయనింప చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నానని, తాను దోచుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదని, తనకు మంచి హాస్పిటల్స్ ఉన్నాయని, తాను పట్టిందల్లా బంగారమే. తనకు డబ్బులపై వ్యామోహం లేదని, తన సొంత పుట్టిన గడ్డకు సేవ చేయాలన్న తపనతో ఉన్నానని ఎమ్మెల్యే వివరించారు. నియోజకవర్గంలో భూ కబ్జా, గంజాయి, గుట్కా లాంటి అవనీతి కార్యక్రమాలు జరగకుండా చర్యలు తీసుకున్నట్లు ఆయన అన్నారు. కొంతమంది గిట్టని వారు తన పీఏ చంద్రశేఖర్ పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, వాటిని నిరూపిస్తే అతనిపై చర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేయనన్నారు. ఇకనైనా కొంతమంది అసత్య ఆరోపణలు మానుకోవాలని, లేనియెడల ప్రజలే తగిన రీతిలో సమాధానం చెప్పే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.

## బీజేపీ జిల్లా కమిటీ సభ్యులను సన్మానించిన కోలా ఆనంద్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ జిల్లా నూతన కార్యవర్గంలో బాధ్యతలు స్వీకరించిన శ్రీకా ళహస్తి నియోజకవర్గం అసెంబ్లీ కి చెందిన ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, కార్యదర్శి మునీశ్వరి, కార్యవర్గ సభ్యులు లింగా బత్తిన గోపాల్, యతీందర్ రెడ్డి, రమణారెడ్డిలకు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానం చేశారు. శ్రీకాళహస్తి ఏరియా గవర్నమెంట్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించిన గరికపాటి రమేష్ బాబుకి శుభాకాంక్షలు సన్మానం చేశారు. కోలా ఆనంద్ మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వారు పార్టీ అభివృద్ధికి, ఎన్డీఏ కూటమి రాష్ట్ర మరి కేంద్ర ప్రభుత్వాలు యొక్క సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేస్తూ నిరంతరం పని చేయాలని తెలిపారు. జిల్లా అధికార ప్రతినిధి కొండేటి గోపాల్ మాట్లాడుతూ మాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షు లు మాధవ్‌కి, సంఘటన మంత్రి మధుకర్ జికి, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులుకి, రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనందకి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు సహకారం అందించిన జిల్లా పదాధికారులు అధికారులు, సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు హరీష్ రెడ్డి, ఏడం కృష్ణయ్య, భగీర్తి వెంకటేష్, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, సీనియర్ సభ్యులు ధర్మ యాదవ్, కునాటి నాగ రాజు, కుమార్ నాయుడు, తానికొండల భరత నాయుడు, యుగంధర్, మునిరాజా, సుధాకర్, తోట విజయ్, సజ్జా హరీష్, సిద్దు రాయల్, సత్య, శివ, పవన్, తులసి, బిందు రాయల్, చెంచురెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

## మా గ్రామంలో క్రీడ మైదానానికి స్థలం ఇప్పించండి

**- టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డికి యువకులు వినతి**



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** క్రీడా మైదానానికి స్థలం ఇప్పించాలని మండలంలోని మదనంబేడు యువకులు పలువురు నియోజవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డికి విన్నవించారు. శు క్ర వా రం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి శంకర్ రెడ్డి ఏఎంపురం వెళ్తూ మార్గం మధ్యలో మదనంబేడు గ్రామం వద్ద ఆగారు.ఈ నేపథ్యంలో క్రీడాకారుల సౌకర్యార్థం స్థలం ఇప్పించాలని యువకులు కోరారు.అలాగే స్మశానం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించడానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని విన్నవించారు. మరమతుకు గురైన జడ్పీ ఉన్నత పాఠశాల భవనాలను బాగు చేయించాలన్నారు. దీనిపై టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి స్పందిస్తూ సాధ్య సాధ్యాలను పరిశీలించి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంతకు మునుపు యువకులు,మహిళలు కలసి శంకర్ రెడ్డికి గజమాల వేసి సాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నరేంద్ర,మురళి (చికెన్ చిన్న),గురునాథం,దయ, జనసేన నాయకుడు రాజేష్ తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**- మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సూచనలతో ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ పార్టీ అధ్యక్షులు,కడ అడ్వైజర్ రాజ్ కుమార్ అన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జననాయకుడు కార్యక్రమంలో 25, 3 వార్డులకు సంబంధించి ప్రజలు త్రాగునీళ్లు, డ్రైనేజు ,కరెంటు సమస్యల గురించి అర్జీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఎమ్మెల్సీ కడా చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ సూచనలు మేరకు కుప్పం మున్సిపల్ 3,25 వ వార్డు లక్ష్మీపురం లో స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం రాజకుమార్ పర్యటించారు. కరెంటు స్తంభాలు మరియు నీటి సమస్యల కొరకు సంబంధిత అధికారులకు కలిసి వెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారులను కోవడమైనదిని తెలిపారు. అతి త్వందరలో ప్రజల సమస్యలును పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ రవి, మాజీ ఎంపిటిసి ఉమాపతి నాయుడు, పార్టీ అధ్యక్షులు నారాయణ, కౌన్సిలర్ అభ్యర్థి లోకేష్ , హరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంధ క్రీడాకారునికి ప్రోత్సాహం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** భారతదేశం గర్వించదగిన రీతిలో అంధ క్రీడాకారుడు ముప్పాళ్ళ శేషగిరి ఇటీవల జరిగిన జాతీయ స్థాయి గోల్బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ చూపి సెప్టెంబర్ ఒకటి 2025న ఈజిప్టు దేశంలోని అలెగ్జాండ్రియాలో జరిగే అంతర్జాతీయ పోటీలకు ఎన్నికలుగా విదేశాలకు వెళ్లి క్రీడా పోటీలలో పాల్గొనడానికి శేషగిరికి ఆర్థికంగా సాయమందించాలని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ని ఆంధ్రప్రదేశ్ అందులకు క్రీడా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెంచల నరసయ్య అభ్యర్థించగా ఈ విషయం రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల దృష్టికి రాగా వెంటనే స్పందించిన రమేష్నాథ్ భారతదేశ జెండా అంతర్జాతీయ విని వీధులలో రెపరెపలాడడం మన దేశానికి గర్వకారణం అని ప్రత్యేక ప్రతిభావంతుడైన శేషగిరిని అభినందించి ప్రోత్సహించడం దేశభక్తునిగా నాకు గర్వంగా ఉందని సాయం అందిస్తానని ముందుకొచ్చి కలెక్టర్ చేతుల మీదుగా ఒక లక్ష రూపాయలు చెక్కునందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వెంకటాపురం పంచాయతీ పరిధిలో అక్రమ కట్టడాలు తొలిగిపు



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** మండలంలోని వెంకటాపురం పంచాయతీ పరిధిలో సర్వే నెంబర్ 380 లో రేణిగుంట తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాలు రెవెన్యూ సిబ్బంది చెరువు పోరంబోకు భూమిలో అక్రమంగా నిర్మించిన 28 ఇళ్లను గురువారం కూల్చివేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఈ అక్రమ కట్టడాలపై పలు మార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ ఆక్రమితులు స్పందించక పోవడంతో, జేసీబీల సాయంతో కూల్చివేత ప్రక్రియ ప్రారంభించామని తెలిపారు. ఇకపై ఎవరైనా భూ ఆక్రమణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఆమందూరు పంచాయతీలో క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం ఆమందూరు గ్రామ పంచాయతీలో స్విమ్స్ పింక్ బస్ ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్లు నిర్వహించారు. స్విమ్స్ వైద్యురాలు చైతన్య భాను ఏర్పేడు పిహెచ్ సి వైద్యురాలు డాక్టర్ లావణ్య. సర్పంచ్ బొడుగు బాల గురునాథం యాదవ్, పంచాయతీ కార్యదర్శి కిషోర్, సచివాలయం సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు సుమారు 30 మందికి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమందురు గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు.

## కూటమి పాలనలో గ్రామాలు అభివృద్ధి



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సూచనలు మేరకు తంగళ్ళపాలెం పంచాయతీలో తొలి అడుగు పిలుస్తుంది రా కదలిరా కార్యక్రమం నిర్వహించారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంనికి తెలుగుదేశం పార్టీ తొట్టంబేడు మండల అధ్యక్షులు రావెళ్ల మునిరాజానాయుడు. రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, చెంచు కృష్ణ నాయుడు, ఎస్విపి కిరణ్ నాయుడు, రామకృష్ణ నాయుడు, రామానాయుడు,మోహన్ నాయుడు, సుదర్శన్ నాయుడు, భాస్కర్ నాయుడు, చెంచు నాయుడు, చంద్రశేఖర్ నాయుడు, మురళి, హరిబాబు, టిడిపి నాయకులు, బూత్ ఇంచార్జ్ హైమావతి, యూనిట్ ఇన్చార్జిలు, లెక్కలు మురళి నాయుడు, కమల్ కుమార్, శేషం నాయుడు, బాబు నాయుడు, కనపర్తి చలపతి, విజయ్ కుమార్ నాయుడు, రాజేంద్ర, కాసరం రాఘవులు, కనపర్తి చలపతి, శంకర్ నాయుడు, కంచినిపల్లి మోహన్, బొక్కిషం గురప్ప, ఇలగనూరు వెంకట కృష్ణయ్య, వేమలయ్య,, సుశేకర్ నాయుడు, తోట్టంబెడు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు నెలబల్లి సునీల్, సింగమల భాస్కరయ్య, ఈడూరు రామయ్య, ఎక్స్ సర్పంచ్ కనపర్తి చలపతి, కల్లిపూడి సుబ్రహ్మణ్యం, మెరిమి వెంకటసుబ్బయ్య, పూడి ప్రభాకర్, తో కలసి గౌడమాల ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

## పంగూరులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు శుక్రవారం మండలంలోని పంగూరు గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం ఒక్క సంవత్సరం కాలంలో అందించిన సంక్షేమ అభివృద్ధి పథకాలు గురించి గ్రామ ప్రజలుకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, రెడ్డివారి గురువారెడ్డి, పేరం ధనంజయులు నాయుడు, పున్నారావు, శివశంకర్ రెడ్డి, మోహన్ నాయుడు, బత్తల గిరినాయుడు, సూరి నాయుడు, సుబ్రహ్మణ్యం యూనిట్ రవి నాయుడు నాగేశ్వరరావు, రాఘవేంద్రరావు, చంద్రశేఖర్ నాయుడు, సురేష్, మునెయ్య, రాజ, బి. క్రిష్ణయ్య, డి. వెంకట రత్నం నాయుడు, డి. నరసింహులు నాయుడు, వి. రామచంద్రయ్య, డి.శేషమనాయుడు, రమేష్, తిరుమల నాయుడు, శీను, డి. మునిశేఖర్ రెడ్డి ,హరి, క్రిష్ణవేణి, రాచతి సుబ్రహ్మణ్యం, దొరస్వామి, జయప్రకాష్ నారాయణ, బాలకృష్ణ, బాలాజీ,రాజగోపాల్, మునెయ్య, ఉమాశంకర్, జి. సుబ్బు యాదవ్, సుధాకర్ నాయుడు, మనోహర్ నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు, పంగూరు పంచాయతి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలలో ఇళ్లు నిర్మాణం పనులు వేగవంతం చేయండి

**- రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ శివప్రసాద్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం వైయస్సార్ జగన్ అన్న కాలనీ, ఊరందూరు జగనన్న కాలనీలో నిర్మాణాలు జరుగుతున్న పనులను శుక్రవారం అధికారులతో కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు వేగవంతం చేయాలని, సీసీ రోడ్లు విద్యుత్ లైన్లు, మంచినీటి సౌకర్యం కుళాయిలు ఏర్పాటు కాలనీలో మౌలిక వస్తువులపై సిబ్బంది సమన్వయంతో వేగవంతం చేయాలని కోరారు. పీడీ దయాకర్, ఈ ఈ,శ్రీనివాసులు, డి ఈ మోహన్ రావ్, ఏ ఈ రమణయ్య, ఇంజనీరింగ్ సిబ్బంది కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## 28న వ్యక్తిత్వ వికాసంపై సద్గమయతో శిక్షణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** టీటీడీ, హిందూ ధర్మ ప్రచార పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 28న టీటీడీ పాఠశాలల్లోని విద్యార్థులకు మానవీయ, నైతిక విలువలు, సంస్కృతి సాంప్రదాయాలు, వ్యక్తిత్వ వికాసంపై సద్గమయ కార్యక్రమం పేరుతో శిక్షణ ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో ప్రధానంగా నగరంలోని ఎపీఎస్ హైస్కూల్, ఎస్వీ ఓరియంటల్ హైస్కూల్, ఎస్వీ హైస్కూల్, ఎస్కేఆర్ఎస్ ఇంగ్లీషు మీడియం స్కూల్, పద్మావతి బాలికల పాఠశాల, తాటితోపు వద్దగల ఎస్కేఎస్ హైస్కూల్, తిరుమలలోని ఎస్వీ హైస్కూల్లలోని 8, 9, 10 తరగతులు చదివే డే స్కాలర్ విద్యార్థులకు గంట పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలియజేశారు. ప్రత్యేకంగా శిక్షణ పొందిన 70 మంది ఉపాధ్యాయులచే ఈ శిక్షణ ఇస్తామన్నారు.

## ధర్మరాజు ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలు పెరుగు తేనె హరిద్రవం చందనం పసుపుతో కూడిన అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి మొదలియార్, ఉప కోశాధికారి సాయి రాయల్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దళిత ద్రోహి జగన్ రెడ్డి-దళిత బాంధవుడు, పేదల పెన్నిధి ఎమ్మెల్యే పాశిం



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** దళిత ద్రోహులు జగన్ అండ్ కో బ్యాచ్చే నని, దళిత బాంధవుడు, పేదల పెన్నిధి గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అని తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు పలువురన్నారు. గురువారం వాకాడులో నిర్వహించిన బాబు షూరిటీ–మోసం గ్యారెంటీలో వైఎస్ఆర్సిపి నాయకులు చేసిన విమర్శలపై శుక్రవారం చిట్టమూరు తేదేపా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఖండించారు.విమర్శలు చేసిన వైయస్సార్సీపీ నాయకులు, వాకాడు జడ్పిటిసి రౌతు రామకృష్ణపై పదునైన విమర్శలతో వార్నింగ్ ఇచ్చారు.అధికారం పోయినా అహంకారం తగ్గలేదని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పై నోటికి వచ్చినట్లు వాగితే ప్రతిఘటన తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని చెత్తబుట్టలో పడేసిన నిరంకుశ పాలకుడుగా జగన్మోహన్‌రెడ్డి చేసిన పాపాలు ప్రజలందరికీ తెలుసన్నారు. పథకాలన్నింటినీ పీకేసి దళితులకు దగా చేసిందెవరో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు.రియల్ ఎస్టేట్ పేరుతో కోట్లు కూడేసుకుని జడ్పిటిసిగా గెలిచిన రామకృష్ణకు ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి కాదన్నారు. ప్రజా నాయకుడిగా, సేవకుడిగా నిత్యం పేదలే ప్రాణంగా పనిచేస్తున్న పాశం సునీల్ పై విమర్శలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో తేదేపా చిట్టమూరు మండల ప్రధాన కార్యదర్శి గుంపర్ల చిన్నారావు,ఎస్సీ సెల్ మండల అధ్యక్ష,కార్యదర్శులు కల్లూరు మణి,సగుటూరు హనుమంత్,ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి గుంపర్ల శ్రీనివాసులు, బందిలి అంకయ్య,కంటేపల్లి వెంకట రమణయ్య, కోడివాక మోహన్, వాటంబేటి వెంకటేశ్వర్లు,శ్రీపతి మురళి,బల్లి ఉదయ్, ఉడుత శ్రావణ్ కుమార్,కావలి సునీల్,ఉద్దూరు సుబ్రహ్మణ్యం, ముసులూరు రమేష్,వాటంబేటి జాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజురీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం విద్యార్థులకు తల్లికి వందనం, ఫీజురీయింబర్స్మెంట్ బకాయిలు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్ఓ జిల్లా కార్యదర్శి ఆర్ ఆషా డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎమ్మార్ పల్లి సర్కిల్లో పీడీఎస్ఓ నాయకులు, విద్యార్థులతో కలసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆమె మాట్లాడుతూ ఫీజురీయింబర్స్మెంట్ ఒక క్వార్టర్కు రూ.700 కోట్లు, వసతిదీవెన రూ.1,100 కోట్లు చొప్పున ఒక సంవత్సరానికి 3,900 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. మొత్తంగా రెండేళ్లకు 7,800 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉండగా ఇప్పటికి కేవలం రూ.1,400 కోట్లు మాత్రమే విడుదల చేసి చేయిదులుపుకోవడం దారుణమన్నారు. మిగిలిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు కళాశాలలు విచ్చల విడిగా ఫీజులు పెంచుకుని విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తుంటే ప్రభుత్వం చోద్యం చూస్తోందని విమర్శించారు. వెంటనే పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని, లేనిపక్షంలో విద్యార్థి సంఘాలతో కలసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ఓ నాయకురాలు స్రవంతి, సభ్యులు దేవేంద్ర, బాలాజీ, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు టేప్ ఎక్స్పో- 2025 ఎగ్జిబిషన్



**తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్:** తిరుపతి నగర ప్రజలకు భవన నిర్మాణం అవగాహనకు ఎయిర్ బైపాస్ రోడ్డు లోని పిఎల్ ఆర్ కన్వెన్షన్ హాల్ నందు ఎక్స్పో 25 ఎగ్జిబిషన్ ఈనెల 26,27 తేదీలలో(శని, ఆది వారాలు) ది అసోసియేషన్ ఆఫ్ ప్లానర్స్ అండ్ ఇంజనీర్స్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు టేప్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మల్లి ప్రసాద్ రెడ్డి తెలిపారు శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్స్ మంత్రి అనగాని సత్యయ ప్రసాద్, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల వరప్రసాద్, తిరుపత ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరు అవుతున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని తిరుపతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో ది అసోసియేషన్ ఆఫ్ ప్లానర్స్ అండ్ ఇంజనీర్స్ చైర్మన్ టి. వెంకటేష్ బాబు ,జనరల్ సెక్రెటరీ బుసా షణ్ముగం,ట్రెజరర్ సందీప్,వైస్ ప్రెసిడెంట్లు నాగేశ్వరరావు,జాయింట్ సెక్రటరీ బంగారయ్య,ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేష్,వెల్ఫేర్ సెక్రెటరీ సురేష్ పాల్గొన్నారు.

## బీజేపీ నేతల సంబరాలు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని గోకుల్ సర్కులందు బిజెపి నాయకులు శుక్రవారం ఇందిరాగాంధీ పాలన4077 రోజులు చేస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ4078 రోజులు పూర్తి చేసి ఇందిరా గాంధీ రికార్డును అధిగమించారని పట్టణ అధ్యక్షుడు జగదీష్ రాజు ఆధ్వర్యంలో బాణ సంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మల్లికారాణి నాన్ బాల్ కుమార్ టీవీఎస్ ప్రసాద్ మణి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో చేతిబోరు మరమ్మతులు



**శ్రీకాళహస్తి. మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలతో శుక్రవారం పట్టణం స్దానిక 22 వవార్డులో మున్సిపల్ చేతి బోరును మరమ్మతు చేశారు. ఎన్టీఆర్ నగర్‌లో గత కొన్ని సంవత్సరాలు నుండి ప్రజలకు ఉపయోగపడే చేతిబోరు మరమ్మత్తుకు గురై నిరుపయోగంగా వుండేది. ప్రజలు వార్డు ఇంచార్జి నెమళ్ళూరు బుజ్జి దృష్టికి తీసుకురాగా బుజ్జి ఎమ్మెల్యే సుదీర్ రెడ్డితో మాట్లాడటం జరిగింది. ఎమ్మెల్యే ఆదేశాలతో మున్సిపల్ సిబ్బంది చేతి బోరును మరమ్మత్తులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. వార్డు పుర ప్రజలు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్యకర్తలు మునిబాబు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థినులకు దుస్తులు పంపిణీ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీలో ఉన్న బాలికల ఉన్నత పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలకు దుస్తులు పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు శేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యతలు మరియు రాష్ట్ర మాల కార్పొరేషన్ ఫైనాన్స్ డైరెక్టర్ యుగంధర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. యూనిఫామ్ దుస్తులు అందించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్. జనసేన పార్టీ నాయకులు శోభన్ బాబు, రాజేష్, సెల్వి, విజయ్ రాఘవ వెంకటేష్ ,ఉదయ్, ఉపాధ్యాయులు మునీంద్ర, కన్నయ్య, రవి, శశికపూర్, వేణుగోపాల్ రెడ్డి, కోమలేశ్వరి, చిత్ర, వేణుగోపాల్, జయదేవ్, రామ్మోహన్, సరిత, భారతి, గీత ,కస్తూరి ,వరలక్ష్మి, వనజ, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అర్జున తపస్సు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** చుట్టుగుంట రామాపురంలో జరుగుతున్న మహాభారత ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అర్జున తపస్సు కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు తపస్సుమానుకు వేదమంత్రాలు ప్రత్యేక పూజలు చేసి తపస్సు నిలబెట్టారు రామాపురం గ్రామానికి చెందిన సింగిల్ విండో మాజీ డైరెక్టర్ కొట్టే ముద్దుకృష్ణారెడ్డి దంపతులు సాంప్రదాయపద్ధంగా పూజ సామాగ్రిని తమ ఇంటి వద్ద నుండి ద్రౌపది అమ్మ వారి ఆలయానికి తీసుకొచ్చారు ప్రత్యేక పూజలు నిర్వహించి తపస్మాను వద్ద ఉంచారు అర్జునుడు వేషధారి అయిన ముద్దుకృష్ణారెడ్డి మెట్టు మెట్టుకు పాటు పాట పాడుతూ శివనామస్మరణతో తపస్సు మాను పైకి చేరుకున్నారు తపస్మాను నుంచి విసిరే పూజా ద్రవ్యముల కొరకు మహిళా భక్తులు పెద్ద ఎత్తున పోటీపడ్డారు సంతానం లేని మహిళలు తపస్సు మానుచుట్టు తడి బట్టలతో వరుపడ్డారు.



# కూటమి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి

## డాక్టర్ హరిప్రసాద్ ఇంటికి విచ్చేసిన మంత్రి రామానాయుడు

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం లోని అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతోందని రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ చెప్పారు. శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ నివాసానికి విచ్చేశారు. కూటమి ప్రభుత్వ ఏడాదిపాలనపై కరపత్రాన్ని మంత్రి రామా నాయుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ కుటుంబ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ శాసన పరిపాలనలో పారదర్శకత ప్రజల భాగస్వామ్యం విశ్వస నీయతకు మారుపేరని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల బీజం వేస్తూ ప్రభుత్వం తీసుకున్న బాధ్యతాయుత దృక్పథానికి నిదర్శనంగా నిలచిందన్నారు. మంత్రిని సన్మానించిన డాక్టర్ హరిప్రసాద్. నీటిపారుదల శాఖ మంత్రి రామానాయుడుకు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ శాలువతో ఘనంగా సత్కరించి కందూరు నరసింహస్వామి ప్రతిమను అందజేశారు.



# నిరంతర సేవకులు పీసీ రాయలు

### కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్టు ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు

### టీటీడీ అన్నదాన ట్రస్టుకు రూ.10లక్షలు విరాళం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

రాయలసీమ జిల్లాలలో కరోనా సమయంలో ఎంతోమంది బాధితులకు అండగా నిలిచి,పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు నిరంతరం సేవా కార్యక్రమాలు కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ ద్వారా సేవ చేస్తున్న డాక్టర్ పిసి రాయలు నిరంతర సేవకులని పలువురు ప్రముఖులు కొనియాడారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పిసి రాయులు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శిల్పారామం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ పిసి రాయులు హాజరై వైద్యశిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ వాకర్ సభ్యులందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి రోజు నడక ద్వారా శరీరానికి ఎంతో మేలు జరుగుతుందని, తద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ ప్రయత్నం



చేయాలని సూచించారు. అనంతరం వాకర్స్ ఆధ్వర్యంలో భారీ కేకును కట్టేసి అందరికీ పంచిపెట్టారు. తర్వాత తిరుమలకు చేరుకుని టిటిడి నిత్య అన్నదాన ట్రస్టుకు అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరికి ఎల్వీ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ద్వారా పిసి రాయల్ రూ.10 లక్షలు విరాళంగా అందజేశారు. అలాగే గాంధీ రోడ్డు లోని కస్తూర్బా గాంధీ ట్రస్ట్ కార్యాలయం వద్ద డాక్టర్



పీసీ రాయలు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిటిడి పాలక మండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ హాజరై కేకులు కట్ చేసి అనంతరం వెయ్యి మంది పేద ప్రజలకు అన్నదానం చేశారు. కస్తూర్బా గాంధీ ట్రస్ట్ 20 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం రాత్రి కచ్చిపి ఆడిటోరియంలో కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిల్పారామం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, ఎంఎల్.నాయుడు, విజయ్ కుమార్, జయదేవరాజు, ఉమాపతి, డాక్టర్ రెడ్డప్ప, డాక్టర్ ఏఆర్ రెడ్డి, ఉదయగిరి కృష్ణమూర్తి, బండి మధుసూదన్ రెడ్డి, గాదె సుబ్రహ్మణ్యం రెడ్డి, కే.విజయభాస్కర్ రెడ్డి, ట్రస్ట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఎన్‌సీడీ సెల్‌ను ఏర్పాటు చేసుకోవాలి : కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఎన్‌సీడీ సెల్‌ను ఏర్పాటు చేసుకోవడానికి కార్యాచరణ ప్రణాళికలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత వైద్య సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో చిత్తూరు సిఎంసి వారి ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ కంట్రోల్ ప్రోగ్రామ్ అంటువ్యాధి లేని జీవనశైలి వ్యాధులు దేశ ప్రజారోగ్య వ్యవస్థకు అనారోగ్యం, మరణాలు, ఆర్థిక భారం రెండింటిలోనూ భారీ ముప్పును కలిగిస్తున్నాయి. తెలిపారు. వయస్సు ఆర్థికస్థితితో సంబంధం లేకుండా జనాభాలోని అన్ని వర్గాలలో అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు శారీరక వ్యాయామం లేకపోవడం జీవనశైలి వ్యాధుల పెరుగుదలకు దోహదపడ్డాయి, 30, 70 సంవత్సరాల మధ్య వయస్సు గల ఉత్పాదక వయస్సు గలవారిలో మొత్తం మరణాలలో 52% యొక్క ఏదో ఒక కారణం వల్ల సంభవిస్తున్నాయని గణాంకాలు తెలుపుతున్నాయన్నారు. 30 ఏళ్ల పైబడిన జనాభాకు వారి వ్యాధి పరిస్థితులతో సంబంధం లేకుండా నాన్ కమ్యూనికబుల్ వ్యాధుల కోసం స్క్రీనింగ్ ఎన్‌సిడిలతో గుర్తించబడిన వారందరికీ ఉచిత మందుల సరఫరా



చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతూ ఉందని జిల్లాలో అమలలో భాగంగా చిత్తూరు సిఎంసి, అపోలో హాస్పటల్ ఆధ్వర్యంలో త్వరలో సమావేశం నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వాసుపత్రిలోని ఏఎన్ఎం. మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, ఇతర వైద్య సిబ్బందికి ఎన్సీడీలపై అవగాహన కల్పించాలని జిల్లా వైద్య శాఖ అధికారిని ఆదేశించారు. అతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోసిరిక్స్ హెల్త్‌కేర్ పరికరములు కచ్చితంగా పనిచేస్తున్నయా లేదా డిఎంహెచ్ఓ తనిఖీ చేయాలని ఆదేశించారు. సిఎంసి ఆధ్వర్యంలో హెచ్డబ్ల్యుసి, పీహెచ్సీలో టెలికన్సల్టెంట్స్ ఎలా నిర్వహిస్తున్నారు. జిల్లాలో వైద్య సిబ్బంది కూడా అలాగే శిక్షణ కార్యక్రమాలు డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు, డేటా మేనేజ్మెంట్‌ను గురించి కూడా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డి.టి. సుధారాణి, డిసిహెచ్ఎస్ పద్మాంజలి, సిఎంసి డాక్టర్ ప్రతినిధి శిరీష పాల్గొన్నారు. చిత్తూరు సిఎంసి వారి పవర్ ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు.

# అంబేద్కర్ భవనాలకు నూతన హంగులు అద్దండి : ఎమ్మెల్సీ బల్లి

**గూడూరు, మేజర్‌న్యూస్:** అంబేద్కర్ జ్ఞాపక చిహ్నాలుగా ఉన్న భవనాలను కాపాడాలని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో అంబేద్కర్ భవనాలకు మంజూరు చేసిన స్థలాలు వివరములను



ఇవ్వాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులను కోరారు. గూడూరులో ఉన్న అంబేద్కర్ భవనం గతంలో తన తండ్రి మాజి ఎంపి దివంగత బల్లి దుర్గాప్రసాద్ రావు శాసనసభ్యులుగా ఉన్నప్పుడు నిర్మించారని, ఇప్పుడు ఆ భవనము శిథిలావస్థ స్థితికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ అంబేద్కర్ భవనము స్థానంలో నూతన అంబేద్కర్ భవనాన్ని నిర్మించవలసిందిగా జిల్లా కలెక్టర్‌ని కోరారు. జిల్లాలోని శిథిలావస్థ స్థితిలో ఉన్న సాంఘికసంక్షేమ శాఖ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలలను కూల్చివేసి నూతన భవనాలకు అనుమతులు ఇవ్వాలన్నారు. 2008 సంవత్సరంకి ముందు ప్రభుత్వ పేద ఎస్‌సిలకు నిర్మించిన గృహాలను పరిశీలించి నివాస యోగ్యం కాని, గృహాల స్థానంలో నూతన గృహాలను మంజూరు చేయాలని కోరారు. కోట మండలంలోని సాంఘిక సంక్షేమ శాఖ స్థలంలో ఉన్న 30 సెంట్లతో పాటు 20సెంట్లతో కలిపి,మొత్తం 50 సెంట్లతో అంబేద్కర్ భవనం నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరారు. డివిఎంసి సభ్యులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని గుర్తింపు కార్డులు మంజూరు అయ్యాక,సమీప పోలీస్ స్టేషన్ లకు వెళ్ళినప్పుడు పోలీస్ శాఖ అధికారులతో స్నేహ పూర్వ వాతావరణంలో హుందాగా నడుచుకోవాలని డివిఎంసి సభ్యులకు ఎమ్మెల్సీ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్, డీఆర్వో జి.నరసింహులు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ విక్రమ్ రెడ్డి, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, రెవెన్యూ డివిజనల్ అధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, వివిధ శాఖ ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**చిల్లకూరులో...** కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని బనవాసి రెసిడెన్షియల్ స్కూలులో చదువుతూ ఇటీవల మరణించన చిల్లకూరు మండలం,పల్లెవానిదిబ్బ గ్రామానికి చెందిన కల్తిరెడ్డి మస్తానయ్య కుమార్తె కల్తిరెడ్డి రిషిత కుటుంబాన్ని ఆదుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఎంఎల్‌సి కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ఆ కుటుంబానికి తగిన సాయం తప్పనిసరిగా చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## వచ్చేనెల ఆగస్టు ఐదు లోపు నీడ్ అసెస్మెంట్

# సర్వే మ్యాపింగ్ ను పూర్తిచేయాలి

- జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లాలో వచ్చే నెల ఆగస్టు 5 లోపు పి 4 లో భాగంగా నీడ్ అసెస్మెంట్ సర్వే మండల, గ్రామ స్థాయిల వారీగా పి 4 మ్యాపింగ్ ను పూర్తిచేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ వి.సి హాల్ నందు జిల్లాలో పి.4 మ్యాపింగ్ పని తీరుపై జిల్లా, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాధాన్యంత ఇస్తున్న వాటిలో పి 4 ఒకటని జిల్లాలో బంగారు కుటుంబాలను గుర్తించి వారి కనీస అవసరాలకు తగిన మార్గదర్శకులను మ్యాప్ చేయాలని అధికారులకు సూచించారు. గ్రామ సభల్లో జిల్లా అధికారులు , మండల అధికారులు పి 4 పై ప్రజలకు వివరించి వారికి అవగాహన కల్పించి వారి అభివృద్ధికి తోడ్పడాలన్నారు. గ్రామ సభల ద్వారా బంగారు కుటుంబాలకు కావలసిన అర్హతలు కలిగి ఉన్నారా లేదా అని చూసుకొని నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు వారి లాగిన్ లో అర్హులైన వారిని మాత్రమే నమోదు చేసి అనర్హులైన వారిని డిలీట్ చేయాలన్నారు. పి.4 మ్యాపింగ్ లకు ఆగస్టు 5 కల్లా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, మున్సిపల్ కమిషనర్లు కార్యక్రమంలో పాల్గొని పి 4 ప్రక్రియను వేగవంతం చేసేలా అవగాహన కల్పించాలన్నారు. గ్రామాన్ని యూనిట్ గా తీసుకుని ఆ ప్రాంతానికే చెందిన ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని సూచించారు. ప్రస్తుత టెక్నాలజీ ని వినియోగించుకుని ప్రతి ఒక్కరు వారికి కావలసిన సమాచారాన్ని చూసుకునేలా వారికి సమాచారాన్ని చేరవేసేలా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పనిచేస్తుందని, దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా, మండల స్థాయిలో ప్రతి సమాచారాన్ని ఎమ్మార్వోలు ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు వారి వారి లాగిన్ లలో అప్లోడ్ చేసి ప్రజలకు సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు.జిల్లా అధికారులు అందరూ ఆర్టిజిఎస్ లెన్స్ ద్వారా వారి రిపోర్ట్స్ ను, డాష్ బోర్డును అప్డేట్ చేయాలని తెలిపారు.

## రాష్ట్ర పిఎస్ హెచ్ ఎం ఫోరం కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా పోతుగుంట చిట్టిబాబు ఎన్నిక



**కుప్పం,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పి.ఎస్. హెచ్ఎం. ల ఫోరం కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా ఆదర్శ ప్రాథమిక పాఠశాల అడవిబుదుగూరు హరిజనవాడ ప్రధానోపాధ్యాయులు పోతుగుంట చిట్టిబాబు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర ఫోరం కమిటీ అధ్యక్షులు సి వి ప్రసాద్ ఒక ప్రకటన తెలియజేశారు.ఈ సందర్భంగా పోతు గుంట చిట్టిబాబు మాట్లాడుతూ నా మాతృ సంఘమైన రాష్ట్రోపాధ్యాయ సంఘం చిత్తూరు జిల్లా అసోసియేట్ అధ్యక్షునిగా ఉంటూ పిఎస్ హెచ్ఎంల ఫోరం కార్యదర్శిగా నా బాధ్యతలను నిర్వహిస్తానని ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి నాణ్యమైన విద్యకు ఫోరం తరపున కృషి చేస్తానని తెలిపారు. తనను ఎంపిక చేసిన పి ఎస్ హెచ్ఎంల రాష్ట్ర ఫోరం కమిటీకి కృతజ్ఞతలు తెలిపినారు.

## కుప్పం పట్టణం లోని బి. ఆర్. డి ఆసుపత్రిలో ఉచిత మెగా వైద్య పరీక్ష శిబిరం

**కుప్పం, మేజర్న్యూస్:** కుప్పం పట్టణం ఇతర ప్రాంతాల ప్రజల ఆరోగ్యం కోసం పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో బి.ఆర్. డి ఆసుపత్రి చైర్మన్ డా. సురేష్ బాబు మరియు లయన్స్ అఫ్ కుప్పం వారియర్స్, బ్రెయిన్స్ హాస్పిటల్, అల్టియస్ హాస్పిటల్, బెంగళూరు వారి సౌజన్యంతో కుప్పం బి.ఆర్.డి ఆసుపత్రి నందు 27.07.2025 ( ఆదివారం) రోజున ఉచిత మెగా పరీక్ష శిబిరం ను నిర్వహిస్తామని, ఈ శిబిరం నందు గుండె జబ్బులు, గుండె మంట, ఆయాసం, అలసట,అధిక రక్త పోటు, గుండె నొప్పి మొదలైన లక్షణాలు నరముల సమస్యలు, తల నొప్పి, ఫీట్స్, మూర్ఛ వ్యాధి, తల తిరగడం, జ్ఞాపక శక్తి కోల్పోవడం మొదలైన లక్షణాలు చెవి, ముక్కు, గొంతులకు సంబంధించిన వ్యాధులకు ఉచితంగా చూడబడును అని తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒకరు వినియోగించుకోవాలని లయన్స్ అఫ్ కుప్పం వారియర్స్ మరియు బి. ఆర్. డి ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డా. బి ఆర్ సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.అంతేకాకుండా ఈ శిబిరం నందు ఇసిజి, 2డి ఎక్కో గుండె పరీక్షలు ఉచితంగా చేస్తామని వారు తెలిపారు.

## పలమనేరు బూత్ కమిటీ అధ్యక్షుడిగా హేమంత్ యాదవ్



**పలమనేరు మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన సమాచారం మేరకు పలమనేరు బూత్ కమిటీ అధ్యక్షుడిగా హేమంత్ యాదవ్ కు అవకాశం కల్పించిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, మాజీ ఎంపీ రెడ్డప్పకు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమా కరుణాకర్ రెడ్డి కి జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అన్నకు పలమనేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బూత్ కమిటీ అధ్యక్షుడిగా హేమంత్ యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ.... వైయస్సార్సీపీ పార్టీ తనపై నమ్మకంతో పదవి కట్ట పెట్టినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. తాను పార్టీ కోసం కష్టపడి పని చేస్తానన్నారు. వార్డుల్లో తిరిగి పార్టీ కోసం కృషి చేస్తానన్నారు.

# రికాలింగ్ చంద్రబాబు బాబు- ష్యూరిటీ మోసం గ్యారెంటీ" సభలో రోజా కీలక వ్యాఖ్యలు

- మీ సొంత చిన్నాన్న అయిన చెంగారెడ్డికి మీరు వెన్నుపోటు పొడిచారు



**నగరి, మేజర్ న్యూస్:** నగరి నియోజకవర్గం నిండ్ర మండల కేంద్రంలోని మిట్టకండ్రిక క్రాస్ వద్ద జరిగిన "రికాలింగ్ చంద్రబాబు (బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ)" కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఆర్కే రోజా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు ప్రజలను మోసం చేసిన విధానాన్ని సూటిగా ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి ముందు చంద్రబాబు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మారని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు.ఆమె ప్రత్యేకంగా "బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ" అంటూ చెప్పిన మేనిఫెస్టోపై చంద్ర బాబు, పవన్ కళ్యాణ్ ఇద్దరూ సంతకాలు చేసిన బాండ్ పత్రాలను గుర్తు చేస్తూ, "ఇది మోసం కాదా? ప్రజల నుంచి అధికారాన్ని కొల్లగొట్టడానికి వేసిన చీటింగ్ బాండ్ కాదా?" అని ప్రశ్నించారు.ఆడబిడ్డ నిధి పథకం కింద నెలకు ?1500 మన రాష్ట్రంలో అర్హులైన 2 కోట్ల 70లక్షల మంది అర్హులుగా ఉన్నారు వీరికి గాను. ఈ 13 నెలలకు కలిపి 35 వేల కోట్ల రూపాయలను ఇవ్వాలని వాగ్దానం మోసం చేసి, అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క రూపాయి కూడా ఇవ్వని చంద్ర బాబు, పవన్ కళ్యాణ్ లపై 420 కేసు వేయాలనిలి ఆమె డిమాండ్ చేశారు. ఇక గతంలో తన మంత్రిగా ఉన్న సమయంలో నిండ్ర మండల అభివృద్ధికి అనేక పనులు చేసిన విషయాలను గుర్తు చేస్తూ మండలంలోని పలు గ్రామాల్లో రోడ్లు, బస్‌షెల్టర్లు, త్రాగునీటి వాటర్ ప్లాంట్లు, ఆలయాల అభివృద్ధి, కళ్యాణ మండపం నిర్మాణం వంటి ప్రాజెక్టులు ప్రారంభించి పూర్తిచేసిన విషయాన్ని వివరించారు. అలాగే, టీటీడీ నిధులతో నిండ్రలో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించారని తెలిపారు తనపై విమర్శలు చేస్తున్న నేతలను తప్పుపడుతూ, "మీరు చెయ్యలేనిది నేను చేసి చూపించాను... ఇప్పుడు మిమ్మల్ని ప్రశ్నించడంలో తప్పేంటి?" అంటూ నిలదీశారు. మంత్రిగా ఉన్నప్పుడు నిండ్ర మండలంలోని ఆగిపోయిన ఇల్లు పట్టాలు అన్ని కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తో మాట్లాడి మళ్ళీ ఇవ్వగలిగాను. గతంలో స్థానిక నేతలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మండల చైర్మన్ శ్రీశైలం బోర్డు నాయకులు ఈ ప్రాంతానికి ఏం చేశారు అనే విషయాన్ని ప్రజలు ఆలోచించాలన్నారు.ఈ సభలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిండ్ర మండల వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల ప్రెసిడెంట్ ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, సభ్యులు, మండల కమిటీలు అనుబంధ కమిటీ ప్రెసిడెంట్లు నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఏడాది సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న పి.ఎస్. మునిరత్నం



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గం కుప్పం మున్సిపాలిటీ లో 17,18 వార్డు లో ఇంటింటికీ తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం లో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. భవిష్యత్తులో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. అభివృద్ధి పనులపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు అని తెలిపారు.తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చాను. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు శాంతారాం, మున్సిపల్ అధ్యక్షులు రాజకుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సతేంద్ర శేఖర్, క్లస్టర్ సోమశేఖర్ , యూనిట్ ఇన్చార్జ్ ఆర్ఆర్ రవి, బూత్ కన్వీనర్ కాసిం, పార్టీ అధ్యక్షులు ముజీబ్ , శ్యామ్, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం దుంగలు స్వాధీనం

- రెండు వాహనాలతో సహ నలుగురు నిందితులను పట్టుకున్న పోలీసులు



**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం బస్టాండ్ వద్ద బుధవారం తెల్లవారుజామున అక్రమంగా తరలిపోతున్న 11 ఎర్రచందనం దుంగలను వరదయ్యపాలెం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి నలుగురు నిందితులను అరెస్టు చేశారు.ఎస్సై మల్లికార్జున కథనం మేరకు వరదయ్యపాలెం బస్టాండ్ వద్ద ఎస్సై మల్లికార్జున ఆధ్వర్యంలో పోలీస్ బృందం బుధవారం ఉదయం వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ నేపథ్యంలో ముందుగా స్కార్పియో కారు వాటి వెనుక అశోక లైలాండ్ మినీ వ్యాన్ వచ్చింది.క్రమంలో పోలీసులు రెండు వాహనాలను ఆపి తనిఖీ చేయగా మినీ వ్యాన్లో పైన అనుమానం రావడంతో ఎస్ఐ మల్లికార్జున్ ఎంతో చాకచక్యంగా తనిఖీ చేయగా ఎర్రచందనం దుంగలు బయటపడ్డాయి.దీంతో నలుగురు నిందితులను అదుపులోకి తీసుకోవడంతో పాటు వ్యాన్తో సహ ఎర్రచందనం దుంగలను పోలీస్ స్టేషన్కు తరలించారు. అరెస్టు చేసిన నిందితులలో లంక వినోద్,కృష్ణ, పెంచలయ్య,అనిల్ ఉన్నట్లు ఈసందర్భంగా ఎస్ఐ మల్లికార్జున పేర్కొన్నారు.



## తెలుగుదేశం పార్టీలో బిసి నాయకత్వాలు అధికం

- తెలుగుదేశం నేత డా.యం.ఉమేష్ రావు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** గడచిన నాలుగు దశాబ్దాలు క్రితం వరకు అస్పృశ్యతను ఎదుర్కొంటూ, అణచివేతకు గురైన బలహీన వర్గాలు వారు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా సాధికారత సాధించుకోవడానికి సరైన వేదికగా నిలిచిన తెలుగుదేశం పార్టీ లోనే బిసి నాయకత్వాలు అధికం అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు పేర్కొన్నారు. సీనియర్ బిసి నాయకుడు, తెలుగుదేశం పార్టీ కార్మిక విభాగం వ్యవస్థాపక సభ్యుడు ఏపియస్ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి అయిన కె.రామచంద్రయ్య శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనలు మేరకు తెలుగుదేశం పార్టీ, తొమ్మిదవ వార్డు అధ్యక్షుడిగా నియామకం పొందిన శుభ సందర్భంగా క్రవారం ఆయనకు తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు అభిమాని, సీనియర్ బిసి ఉద్యమ నాయకుడు అయిన రామచంద్రయ్య గాంఢ్ల తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి సానుభూతి పరుడు ఉంటూ, బిసి వర్గాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం వివిధ వేదికలపై తన గళాన్ని వినిపించారని కొనియాడారు. నాలుగు దశాబ్దాల చరిత్ర కలిగిన తెలుగుదేశం పార్టీ ఒక రాజకీయ కర్మాగారం అని, అందునా బిసి వర్గాలతో, బిసి వర్గాల చేత, బిసిలు కోసం పోరాడే వేదికగా నిలిచింది అని, సీనియర్ బిసి నాయకులు, క్రమశిక్షణతో ఉండే రామచంద్రయ్య లాంటి నాయకుల దిశానిర్దేశం భావితరాలకు చాలా అవసరం అని కొనియాడారు. త్వరలో తెలుగుదేశం పార్టీ భర్తీ చేయబోయే నామినేటెడ్ పదవులలో సీనియర్ బిసి నాయకుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక సభ్యుడు అయిన కార్మిక నాయకుడు రామచంద్రయ్యకి సముచిత స్థానం కల్పించాలని తెలుగుదేశం పార్టీ పెద్దలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమం. అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ షేక్ మహబూబ్ బాషా, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,తిరుపతి పార్లమెంటు నాయకులు సయ్యద్ చాంద్ బాషా, బీమాల భాస్కర్ ముదిరాజ్, సంజాకుల మురళీకృష్ణ,మణి,కృష్ణమూర్తి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ జెడ్పీటిసిపై మండిపడ్డ దళిత నాయకులు

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్‌కుమార్‌పై అనుచిత వాఖ్యలు చేసిన వాకాడు జెడ్పీటిసి రౌతు రామకృష్ణ(వైసిపి)పై నియోజవకర్గ దళిత నాయకులు మండిపడ్డారు. శుక్రవారం ఉదయం ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ వాస్తవానికి గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో వైసీపీ నేతలే గూడూరును నరకం చేశారని పేర్కొన్నారు. సఘ వ్యతిరేక కార్యకలాపాలతో ప్రజలకు "యమధర్మ పాలన" చూపడంతోనే మీ పాలనను తిరస్కరించి మార్పు కోసమే టీడీపీకి అధిక మెజారిటీ ఇచ్చారన్నారు. మీకు నీతి గురించి మాట్లాడే అర్హత లేదని ఎమ్మెల్యే గెలిచిన నెల రోజుల్లోనే నియోజకవర్గంలో శాంతి భద్రతలకు పెద్ద పేట వేశారని, అవినీతికి అడ్డుకట్ట వేసే పాలన అందిస్తుంటే దాన్ని చూడలేక బిక్కుబిక్కుమంటున్నారు. ఇకనైనా వైసీపీ నేతలు కువిమర్శలు మానీలని లేకపోతే గూడూరు ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ సమావేశంలో పట్టణ, నియోజకవర్గ ఎస్ సెల్ నాయకులు పాల్గొన్నారు.



## నేదురుమల్లి కుటుంబానికి శకుని లాంటి వాడు భక్తవత్సల రెడ్డి

**వాకాడు, మేజర్‌న్యూస్:** కేడి రెడ్డి క్రిమినల్ నీ మెంటాలిటీ అందరికి తెలుసు, మీ వైసీపీ పార్టీకి ప్రతిపక్షం హోదా ఎక్కడుందని బిజెపి తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు కాపాడు పురుషోత్తం రెడ్డి వైసీపీ నాయకుడు కొడవలూరు దామోదర్‌రెడ్డిని నిలదీశారు. వాకాడు బ్యారేజీ గృహంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో కూటమి నాయకులతో కలిసి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వైసిపి బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అందులో ఎలాంటి తప్పు లేదని కానీ ఆ పార్టీ నాయకుడు కేడి రెడ్డి నిన్న వాకాడులో జరిగిన సమావేశంలో వైసిపి పార్టీని ప్రధాన ప్రతిపక్షం అని తరచూ మాట్లాడటం విచిత్రంగా ఉందన్నారు. అసెంబ్లీలో వైకాపాకు ప్రధాన ప్రతిపక్ష హోదా కూడా రాలేదని ఇది అందరికీ తెలిసిన విషయం అన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో కేడిరెడ్డి అనేక అరాచకాలకు పాల్పడ్డారని పురుషోత్తం రెడ్డి ఆరోపించారు. భక్తవత్సల్ రెడ్డికి అసలు నైతిక విలువలు లేవన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన మంచి పనుల వల్ల, కుమారుడైన వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఒక్క ఛాన్స్ ఇద్దామనే అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని కుక్కలు చింపిన ఇస్తరీ లాగా తయారు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రాన్ని వైయస్ జగన్ పాతిక సంవత్సరాలు పాటు వెనక్కి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అదేవిధంగా నేదురుమల్లి కుటుంబానికి భక్తవత్సల రెడ్డి శకుని లాంటి వాడని అతని దూరంగా ఉంచాలన్నారు.



## థియేటర్‌లో గొడవలకు కారణమైన నిందితులకు కౌన్సిలింగ్.. కేసు నమోదు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఆర్ఆర్ సినిమా థియేటర్‌లో రాత్రి 10 గంటలు సమయంలో శ్రీకాళహస్తి పట్టణం సర్కిల్ దగ్గర ఉన్న ఆర్ఆర్ సినిమా థియేటర్ లో హరి హర వీరమల్లు సినిమా రిలీజ్‌లో భాగంగా కొంత మంది ఆకతాయిలు సినిమా థియేటర్ యాజమాన్యం పట్ల అసభ్యంగా ప్రవర్తించి పబ్లిక్ న్యూసెన్స్ క్రియేట్ చేసి థియేటర్ యొక్క మెయిన్ డోర్ గాజు అద్దాలను పగల గొట్టాడం జరిగింది. నిందితులు. అక్కడ తాగి గలాభా చేయడం జరిగింది. రవి. యేసు అను వారిని గుర్తించడం జరిగింది. ఇందులో భాగంగా శుక్రవారం నిందితులను శ్రీకాళహస్తి పోలీస్ స్టేషన్ నకు పిలిపించి వారికి గట్టిగా కౌన్సిలింగ్ చేసి తదుపరి ఇలాంటి చర్యలు చేయకుండా ఉండే విధంగా వారి ఇరువురిని శ్రీకాళహస్తి తాహసిల్దార్ ఎదుట హాజరు పెట్టడం జరిగింది. వారిపైన క్రిమినల్ కేసు కూడా నమోదు చేయడం జరిగింది. ఇంకొక వ్యక్తి అయినటువంటి యేసు అను వ్యక్తిని కూడా తొందరలో పట్టుకుని అతడికి కూడా కౌన్సిలింగ్ చేయడం జరుగుతుంది అని తెలిపారు.



## మార్కెట్‌లోకి కియా కారెన్స్ క్లావిస్ ఈవి కారు

**తిరుపతి, మేజర్ న్యూస్:** తిరుపతి రూరల్ మండల పరిధిలోని చెన్నై – బెంగుళూరు జాతీయ రహదారిలో ఉన్న హెూషి ఆటో ప్రైవేట్ లిమిటెడ్ కియా కార్ షోరూంలో శుక్రవారం కియా కారెన్స్ క్లావిస్ ఈవి కారు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ సి. జగన్నాధరెడ్డి, డైరెక్టర్లు చెరకు నిరంజన్, సి. భారతి, సి. హెూషిమారెడ్డి లు పాల్గొన్నారు. షోరూం మేనేజింగ్ డైరెక్టర్ సి. జగన్నాథ రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు కియా నుండి విడుదలయిన కియా కారెన్స్ క్లావిస్ ఈ వి కారులో అత్యాధునిక సదుపాయాలతో ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కారులో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన నూతన ఫీచర్లు ఎన్నో ఉన్నాయన్నారు. 200 ఎంఎం గ్రౌండ్ క్లియరెన్స్, 42 కిలో వాట్స్ బ్యాటరీ ప్యాక్ ఒకసారి ఛార్జ్ చేస్తే 404 కిలోమీటర్లు ప్రయాణించే అవకాశం ఉందని చెప్పారు. 4 వేరియంట్లలో డ్రైవింగ్ రేంజ్ 404 కిలోమీటర్లు, 490 కిలోమీటర్లు లభ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కారు బుకింగ్ చేసుకోదలచిన వారు ఎవరైనా సెల్ 8688829739 కు సంప్రదించవచ్చునని మేనేజింగ్ డైరెక్టర్ జగన్నాథ రెడ్డి తెలిపారు.



## ఏ గ్రేడ్ కిచెన్ గార్డెన్ వేయుటకు రైతులకు అవగాహన

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ప్రతి రైతుని ప్రకృతి వ్యవసాయం వైపు మార్చాలి అని ప్రకృతి వ్యవసాయ శాఖ సీనియర్ కన్సల్టెంట్ సురేంద్ర రెడ్డి అన్నారు శుక్రవారం మండల వెలుగు కార్యాలయ ఆవరణలో ఆర్‌వైఎస్ఎస్ కార్యకర్తలు సిబ్బందితో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో జరిగే మహిళా సంఘ సభ్య సమావేశాలకు సిబ్బంది విధిగా హాజరై ప్రకృతి వ్యవసాయ సాగు ప్రగతి విధివిధానాలను తెలియజేయాలన్నారు. తద్వారా రైతులను ప్రకృతి వ్యవసాయ సాగు వైపుకు మార్చటానికి మహిళా సంఘ సభ్యులు కీలకమని పేర్కొన్నారు. ప్రస్తుతం మామిడి వరి పంట నూర్పిడి అవటంతో ఆ పొలాలలో పిఎండిఎస్ కిట్లను చల్లటానికి రైతులను ప్రోత్సహించాలని చెప్పారు. రైతుల పొలాలలో ఏటీఎం, ఏ గ్రేడ్ కిచెన్ గార్డెన్ వేయుటకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ సాగుతో పండించిన పంటలను ఆహారంగా తీసుకోవడం ద్వారా చక్కని ఆరోగ్యం పొందడానికి వీలవుతుందని రైతులకు తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ శాఖ అడిషనల్ డిపిఎం పట్టాభిరెడ్డి మండల టీం లీడర్ విమల ఎంటీ రంగయ్య ఆర్‌వైఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## జర్మన్ లాంగ్వేజ్ నర్సింగ్ ట్రైనింగ్ కరపత్రాల ఆవిష్కరణ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, నైపుణ్యాభివృద్ధి, గిరిజన సంక్షేమం సామాజిక సంక్షేమ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో వర్గానికి చెందిన మహిళా నర్సింగ్ గ్రాడ్యుయేట్లకు ఉచిత శిక్షణ జర్మనీలో ఉద్యోగావకాశాల కల్పన కోసం ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథులు జిల్లా కలెక్టర్, డాక్టర్. ఎస్ వెంకటేశ్వర్, డాక్టర్ నెలవల విజయ, సూళ్లూరుపేట, బల్లి కళ్యాణ చక్రవర్తి ఎమ్మెల్సీ వారి చేతుల మీదగా జర్మన్ లాంగ్వేజ్ నర్సింగ్ ట్రైనింగ్ సంబంధించి కరపత్రాలను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు, రాఘవేంద్ర మీనా, సబ్ కలెక్టర్ గూడూరూ, నరసింహులు డిఆర్‌ఓ, కిరణ్మయి, ఆర్డీవో, సూళ్లూరుపేట, జె.విక్రం రెడ్డి, డిడి ,సోషల్ వెల్ఫేర్ ఆర్. లోకనాథం, డిఎస్డివో, తిరుపతి జిల్లా అధికారులు పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమం తిరుపతి, గుంటూరు, విశాఖపట్నం శిక్షణ కేంద్రాలలో నిర్వహించబడుతుంది. అభ్యర్థులు 35 సంవత్సరాల లోపు వయస్సుతో ఉండాలి. అనుభవం కలిగిన మహిళా అభ్యర్థులు (3 సంవత్సరాలు, 2 సంవత్సరాలు) మాత్రమే అర్హులు. జీతం ఆ2,700 నుంచి ఆ3,500 (భారత కరెన్సీలో సుమారు రూ. 2,40,000 నుండి రూ. 3,10,000 వరకు ప్రతి నెల జీతం), ప్రధాన లాభాలు,శిక్షణ కాలం: 8 నుండి 10 నెలలు, తరగతుల విధానం క్లాస్‌రూమ్‌రెసిడెన్షియల్, ఉచిత భోజనం, వసతి, డాక్యుమెంట్ల అనువాదం అటెస్టేషన్ ఖర్చులు ఉద్యోగదారులు భరిస్తారు. జర్మన్ భాష పరీక్ష మొదటి ఫీజు ఉద్యోగదారులు భరిస్తారు వీసా, విమాన టికెట్ల ఖర్చులు కూడా ఉద్యోగదారులు భరిస్తారు. అవసరమైన డాక్యుమెంట్లు:జనన ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, 12వ తరగతి మార్క్షీట్, నర్సింగ్ డిప్లొమా/%దీ.వాష% సర్టిఫికేట్, నర్సింగ్ లైసెన్స్, వర్క్ ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్లు, పోలీస్ క్లియరెన్స్, గుడ్ స్టాండింగ్ సర్టిఫికేట్, చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్ తదితరులు. నమోదు చివరి తేదీ 07-08-2025 నమోదు లింక్: https://naipunyam.ap.gov.in/user-registration?pageRprogram-registration or dscweotpt@gmail.comపై ఈమెయిల్ ద్వారా అయినా వాళ్ళ పంపించవచ్చు. ఈ అరుదైన అవకాశాన్ని జిల్లాలోని అర్హత కలిగిన అభ్యర్థులు వినియోగించుకోవలసినదిగా కోరుచున్నాను. పూర్తి వివరాల కోసం అభ్యర్థులు తమ వివరాలు skillinternational@apssdc.in కు మెయిల్ చేయగలరు లేదా క్రింది కాంటాక్ట్ నంబర్లను సంప్రదించగలరు:

## సాంఘిక సంక్షేమ వసతి గృహాలను పరిశీలన

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** రాళ్ళబూదుగూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాళ్ళబూదుగూరులో వున్న ప్రభుత్వ బాలికల సాంఘిక సంక్షేమ వసతి గృహం, కడపల్లి వద్ద వున్న కస్తూరిబా ప్రభుత్వ బాలికల సాంఘిక సంక్షేమ వసతి గృహాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ ఉషారాణి పరిశీలించారు.సంక్షేమ వసతి గృహాల పరిసరాలను, మరుగుదొడ్లను మరియు వంటగదులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ వ్యాధుల బారిన పడకుండా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ వెంకటరమణ, ఏఎన్ఎం హైమావతి వసతి గృహల వార్డెన్ సరిత, ఆరోగ్య సిబంది పాల్గొన్నారు.



## ఎన్.బి.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ముగిసిన డిజైన్ శిక్షణ

**కోట, మేజర్‌న్యూస్:** కోట మండలం విద్యానగర్ లోని ఎన్బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగ ఆధ్వర్యంలో గత ఆరు వారాలుగా నిర్వహింపబడుతున్న మెకానికల్ ఇంజనీరింగ్ డిజైన్ నైపుణ్య శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెంగళూరుకు చెందిన డైనమిక్ ఇంజనీరింగ్ సర్వీస్ అధిపతి నాగార్జున పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కోర్సులో భాగంగా ఇండస్ట్రీ నిష్ణాతులచే ప్రత్యేక శిక్షణ ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా కాస్టింగ్ ప్రెస్సింగ్, షీట్ మెటల్ వంటి వివిధ విభాగాలలో డిజైన్ ఇంజనీర్ కి కావలసిన స్కిల్స్ పై శిక్షణ ఇవ్వటం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఇండస్ట్రీ లకు అవసరాలకు కావాల్సిన స్కిల్స్ నేర్చుకున్నారని ఈ స్కిల్స్ ద్వారా నాలుగో సంవత్సరం పూర్తి అయ్యే లోపల మంచి ఉద్యోగం వచ్చేందుకు అవకాశాలు ఉన్నాయి అన్నారు.కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి .విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా భవిష్యత్తులో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విభాగాధిపతి డాక్టర్ సి. హెచ్. ఆర్ విక్రమ్ కుమార్ మాట్లాడుతూ మెకానికల్ ఇంజనీర్లకు డిజైన్ విభాగంలో విస్తృత ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన కరస్పాండెంట్ ఎన్ రాంకుమార్ గారికి విద్యార్థి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ట్రైనర్ శ్రీ అమర్ దుర్గా కోర్స్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ ఈ శిక్షణ పొందిన విద్యార్థులు నాలుగో సంవత్సరంలో మరింత మెరుగుపరుచుకుని మంచి ఉద్యోగం సంపాదించాలని అన్నారు.ఈ ఇంటర్ షిప్ ప్రోగ్రాం నందు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు పవన్ కుమార్, చాంద్ భాషా, దేవి ప్రసాద్ తదితర విద్యార్థులకు బహుమానాలు ఇచ్చారు.ఈ కార్యక్రమానికి కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ వై. అశోక్ కుమార్ రెడ్డి, ప్రొఫెసర్ శ్రీహరి రెడ్డి ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మంత్రి రామానాయుడును సన్మానించిన పులిగోరు

**తిరుపతి మేజర్‌న్యూస్:** తిరుపతి పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును తిరుపతి కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ పులుపూరు మురళీకృష్ణ రెడ్డి శుక్రవారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర, బీసీ సెల్ నగర అధ్యక్షులు మేడికుర్తి విశ్వనాథం పాల్గొన్నారు.



## ఆగస్టు 1 నుండి ఆన్‌లైన్‌లో విశేష హోమం టికెట్లు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి అలిపిరిలోని సప్త గోప్రదక్షిణ మందిరంలో టీటీడీ ప్రతి రోజు నిర్వహించే శ్రీనివాస దివ్యానుగ్రహం టికెట్లను ఆగస్టు 1వ తేదీ నుండి ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేస్తారు. ప్రతి రోజు భక్తులకు కరెంటు బుకింగ్ ద్వారా 50 టికెట్లు, ఆన్‌లైన్‌లో 150 టికెట్లు జారీ చేస్తున్న విషయం తెలిసిందే. భక్తుల విజ్ఞప్తి మేరకు ఆగస్టు 1వ తేదీ నుండి మొత్తం 200 టికెట్లు ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయాలని టీటీడీ నిర్ణయించింది. కావున భక్తులు ఈ విషయాన్ని గమనించి టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది. భక్తుల కోరిక మేరకు శ్రీవారి పాదాల వద్ద తమ శుభకార్యాలు, విశేషమైన రోజుల్లో స్వామివారి అనుగ్రహం కోసం సంకల్పం చెప్పుకుని యజ్ఞం నిర్వహించేలా టీటీడీ ఏర్పాట్లు చేసింది. ఈ విశేష హోమంలో రూ.1600 చెల్లించి గృహస్తులు (ఇద్దరు) పాల్గొనవచ్చు. హోమంలో పాల్గొన్న గృహస్తులకు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం కల్పిస్తారు.

## వైష్ణవి దేవాలయంలో శ్రావణమాసం తొలి పూజలు

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** చౌడేపల్లి మండలం పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు వైష్ణవిదేవి ఆలయంలో శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా ఉదయమే అమ్మవారికి విశేషంగా పంచామృత అభిషేకాలు ఆలయ అర్చకులు అమ్మవారిని రంగురంగుల పూలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. చౌడేపల్లి, పుంగనూరు, మదనపల్లి చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉదయదారులుగా గుంటూరుకి చెందిన శ్రీరామ్ ప్రసాద్ ధర్మపత్ని అన్నపూర్ణ వ్యవహరించారు.



## మంత్రి అనితకు స్వాగతం పలికిన తెలుగు తమ్ముళ్లు

**రేణిగుంట మేజర్‌న్యూస్:** తిరుమల దర్శనార్థం రేణిగుంట రైల్వేస్టేషన్ చేరుకున్న హోం మంత్రి వంగలపూడి అనిత. శుక్రవారం విజయవాడ నుండి వందేభారత్ రైలు నుండి రేణిగుంట రైల్వే స్టేషన్‌కు చేరుకున్న హోంమంత్రి వంగలపూడి అనితకు రేణిగుంట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పలికారు. అనంతరం రోడ్డు మార్గాన తిరుమలకు బయలుదేరి వెళ్లారు.



### చెరువుకు వర్షధార నీరు రాకుండా

## పెద్ద బావుల పేరిట భూ ఆక్రమణ

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** చౌడేపల్లి మండలం కాటిపేరి రెవిన్యూ గ్రామ దాఖల సర్వే నెంబర్ 196 మాదిగకుంట 9 ఎకరాల 50 సెంట్లు విస్తీర్ణంలో కలదు. అందులోనికి చెరువుకు నీరు చేరుటకు గాను వంక పరంబోకు సర్వేనెంబర్ 49లో 2, ఐదు ఎకరాల 40 సెంట్లు విస్తీర్ణం మరియు వంక పరంబోకు సర్వేనెంబర్ 195 నందు వంక పరంబోకు కలదు. మొత్తం విస్తీర్ణాన్ని సదర గ్రామానికి చెందిన చంద్రారెడ్డి, రాజారెడ్డి దౌర్జన్యంగా ఆక్రమించి పెద్ద పెద్ద బావులు నిర్మించి చెరువుకు నీరు చేరనే ఇవ్వకుండా వంక పరంబోకును చదును చేసి సాగు చేయుటకు ప్రయత్నిస్తున్నారు. తద్వారా చెరువుకు నీరు చేరకుండా ఆయకట్టు ధరలు నష్టపోతున్నారు. కావున ఆయకట్టుదారులు న్యాయం చేయవలసిందిగా ఎమ్మార్వోకి అర్జీ సమర్పించుకున్నారు.



## డ్వాక్రా మహిళల జీవనోపాధి అవకాశాలు పెంచాలి

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** స్వయం సహాయక సంఘాల మహిళల జీవనోపాదులు పెరిగే విధంగా క్షేత్రస్థాయిలో సిబ్బంది కృషి చేయాలని డిఆర్‌డిఎ పిడి శ్రీదేవి తెలిపారు. శుక్రవారం చిత్తూరులోని డిఆర్డిఎ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఏపీఎంలు సీసీలలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పిడి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రామాల్లో మెరుగైన కొత్త తరహా జీవనోపాదులు అవకాశాలను గుర్తించాలన్నారు. కొత్త తరహా వ్యాపారాలపై సంఘ సభ్యులు మక్కువ చెబితే వారి ఆర్థిక స్థితిగతులు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈ దిశగా సిబ్బంది కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల సభ్యులను ఆర్థికంగా మరింత అభివృద్ధి చేయడానికి వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమాలన్నీ క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు కావాలంటే సిబ్బంది అంకితభావంతో పనిచేయాల్సి ఉందన్నారు. జిల్లాలో సుమారు 45 మంది లబ్ధిదారులకు నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ ద్వారా రూ 50 వేల విలువచేసే ఎగ్ కార్డులను కూడా అందించాలని నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎంలు రవికుమార్, సునీతా లక్ష్మి, జిల్లాలోని ఏపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.



# వచ్చే నెల 15 నుండి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

### ఏడాది పాలనలో అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించాలి
### మంత్రి నిమ్మల రామానాయుడు

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ నేతృత్వంలో శుక్రవారం సుపరిపాలనలో ఏడాదిపాలన కార్యక్రమాన్ని చింతలచెను నాలుగో డివిజన్లో నిర్వహించారు. ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రైతన్నల సంక్షేమం కోసం ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ, వచ్చే నెల 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. టిడిపి కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాల హామీల అమలు నెరవేర్చడంతోపాటు రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లి విరియడమే లక్ష్యంగా పని చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ బాబుల సారథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్రప్రదేశ్ కొత్త చరిత్ర సృష్టిస్తోందని చెప్పారు. ఏడాది పాలనలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కరపత్రాల రూపంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు దేవనన్నారు. ఎన్టీఆర్ భరోసా, 4000 రూపాయలకు పెన్షన్ పెంపు, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాల అమలుపై ప్రజలకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్స్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, రాష్ట్ర మౌలిక సదుపాయాల కల్పన కార్పొరేషన్ డైరెక్టర్ ఊకా విజయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు దంపురి భాస్కర్ యాదవ్, సూరా సుధాకర్ రెడ్డి, బుల్లెట్ రమణ, టిడిపి నగర అధ్యక్షులు వట్టికుంట చినబాబు, డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆర్.పి శ్రీనివాసులు, టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఆర్. ముని రామయ్య, కార్పొరేటర్ అన్నా అనిత యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## లోకయ్యకి పలువురు నివాళులు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని అనుప్పల్లి గ్రామానికి చెందిన బొడ్డు మధు తండ్రి బొడ్డు లోకయ్య మృతదేహానికి పలువురు నాయకులు నివాళులర్పించారు. శుక్రవారం అనుప్పల్లి గ్రామానికి చేరుకున్న రామచంద్రపురం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి,రామచంద్రపురం మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి, రామచంద్రపురం మండల సింగల్‌విండో చైర్మన్ జనార్దన్ చౌదరి, అనుపల్లి పంచాయతీ వైఎస్‌ఆర్సిపి గ్రామ కమిటీ అధ్యక్షులు దేవరాజు రెడ్డి, రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ బీ సీ సెల్ అధ్యక్షులు జవ్వాది ప్రకాష్ యాదవ్ మాజీ ఎంపీపీ బిందు మాధవి అనుపల్లి పంచాయితీ సర్పంచ్ యాదవ్,మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ మధు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## టైలరింగ్ శిక్షణ యూనిట్ పరిశీలన

**పలమనేరు మేజర్‌న్యూస్:** స్థానిక స్త్రీశక్తి భవనం నందు నిర్వహిస్తున్న జిల్లా బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గత మూడు నెలలగా నిర్వహిస్తున్న టైలరింగ్ శిక్షణ యూనిట్‌ను శుక్రవారం మధ్యాహ్నం మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడి శిక్షణ విధానాన్ని పరిశీలించారు. ఈ శిక్షణలో 70 మంది మహిళలు హాజరు కావలసి ఉన్నది. ఇందులో 56 మంది మహిళలు మాత్రమే హాజరైనారు. ఉదయం నుండి ఒంటిగంట వరకు ఒక షిఫ్ట్ ఒంటిగంట నుండి నాలుగు గంటల వరకు మరో స్విఫ్ట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ శిక్షణ మహిళలకు జీవనోపాధికి ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. వారి పిల్లల భవిష్యత్తుకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా సి ఎం ఎం బాబా, ఓపి భారతి, ట్రైనర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ శిలాఫలకాలు కూల్చివేయడం అనాగరిక చర్య: మాజీ ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత గత వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శిలా ఫలకాలను ధ్వంసం చేసిన వాటిని నేడు మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లాప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడులు పరిశీలించారు. శ్రీకాళహస్తి పట్టణం ఏపీ సీడ్స్ వద్ద ఉన్న శివ సర్కిల్ వద్ద ధ్వంసం చేసిన శిలాఫలకాన్ని పరిశీలించారు. అనంతరం ఏరియా ప్రభుత్వఆసుపత్రి వద్ద శిలాఫలకాన్ని పరిశీలించారు. సుబ్రమణ్యస్వామి కొండ వద్ద తొలగించిన శిలాఫలకాన్ని పరిశీలించారు. బసవయ్యపాలెం వద్ద ఉన్న నందిసర్కిల్ వద్ద ధ్వంసం చేసిన శిలాఫలకాన్ని పరిశీలించారు. మాజీ శాసన సభ్యులు మాట్లాడుతూ, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇప్పటివరకు దాదాపు ఎంత మంది ఎమ్మెల్యేలైను, మంత్రులైన వారు జరిపిన అభివృద్ధి కార్యక్రమాలు శిలా ఫలకాలు ముఖ్యంగా బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జరిపిన అభివృద్ధి కార్యక్రమాలు శిలా ఫలకాలు ఇప్పటివరకు చెక్కుచెదరలేదు. ఇప్పుడు కొత్తగా మీ బిడ్డ బొజ్జల సుధీర్ రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత గతంలో మా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శిలా ఫలకాలు అన్నిటిని ధ్వంసం చేసుకుంటూ పోతున్నారు. అధికారులకు కూడా చెప్తున్నాను వారం రోజుల్లో శిలా ఫలకాలను పునర్నించకపోతే కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తాం. కోర్టులో కేసులు కూడా వేస్తాం. శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన శిలాఫలకం, విజ్ఞానగిరి కొండ క్రింద ఏర్పాటు చేసిన శిలాఫలకం, నంది సర్కిల్, శివయ్య సర్కిల్, హరహర తీర్థం, గిరిప్రదక్షిణ మార్గంలో 9 విడిది మండపాలకు సంబంధించి ఏర్పాటు చేసిన శిలా ఫలకాలను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రాజు, నియోజవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు పఠాన్ ఫరీద్, నియోజవర్గ ఎస్సీసెల్ ప్రెసిడెంట్ కృష్ణయ్య, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు శ్రీవారి సురేష్, కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డి,ఉత్తరాజీ శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, డాక్టర్స్ వింగ్ ప్రెసిడెంట్ శంకర్, తొట్టంబేడు మండల అధ్యక్షుడు కోగిల సుబ్రహ్మణ్యం, కోళ్లూరు హరినాయుడు, ఫజల్, ఆరిఫ్, మా భాష, పెరుమాళ్ చౌదరి, కాశిపాకం సురేష్, శ్రీరాములుగౌడ్, సాగర బి.షర్మిల రాగూర్, ప్రసాద్, నరేంద్ర, గఫూర్, బాబు, శ్రీరాముల్ రెడ్డి, గిరి రెడ్డి, బాలిశెట్టి శేఖర్, అస్లాం, చింతా రాజేంద్ర, గణేష్, ఆర్ట్ మనీ, అబ్బు, అంకయ్య, గిరి, అట్ల రమేష్, నారాయణ, రవి, టైలర్ శ్రీను, నాగరాజు,జై కృష్ణారెడ్డి, సతీష్, సూర్య, యాకూబ్ పాల్గొన్నారు.

# ఐయామ్ ఏ మార్గదర్శి.. కుప్పంలో 250 పేద కుటుంబాల దత్తత



**- చెప్పడమే కాదు... ఆచరిస్తున్నా**
**- ప్రతి బంగారు కుటుంబానికి విజన్ డాక్యుమెంట్**
**- కుటుంబాల ఆదాయం పెరిగేలా ప్రణాళికలు... సర్వే**
**- ఆగస్టు 15 నుంచి పీ4 మొదటి దశ అమలు**
**- ఐయామ్ ఏ మార్గదర్శి పోస్టర్ ఆవిష్కరణ**
**- పీ4పై మంత్రులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, అధికారులతో ముఖ్యమంత్రి జూమ్ కాన్ఫరెన్స్**

**కుప్పం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పీ4 కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలోని 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు ' ఐయామ్ ఏ మార్గదర్శి 'బ్యాడ్జిని అధికారులు చంద్రబాబుకు అందించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి పీ4 కార్యక్రమంపై మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, అధికారులతో ముఖ్యమంత్రి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐయామ్ ఏ మార్గదర్శి పోస్టర్ ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను దత్తత తీసుకుంటున్నాను. ఆ కుటుంబాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాది. మార్గదర్శులు ముందుకు రావాలని పిలుపు ఇస్తున్న నేను.. చెప్పడమే కాదు.. ఆచరించి చూపాలని 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నా. ఈ కుటుంబాల అభ్యున్నతి కోసం ప్రణాళిక రూపొందిస్తాను. ఐయామ్ ఏ మార్గదర్శి. సమాజంలో పేద-ధనికుల మధ్య అంతరాలు తగ్గించే ఇలాంటి కార్యక్రమాన్ని ఎక్కడా చేపట్టలేదు. గతంలో జన్మభూమి స్ఫూర్తితో గ్రామాలను అభివృద్ధి చేస్తే.. ఇప్పుడు పేదలను ఆదుకునేందుకు పీ4 అమలుకు ప్రణాళికలు చేపట్టాం. ఈ కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచేలా రూపొందించాం. పేదలకు చేయూతనిచ్చే పీ4 కార్యక్రమం నిరంతరం కొనసాగుతుంది" అని ముఖ్యమంత్రి చెప్పారు.

**- నేటి బంగారు కుటుంబాలే... రేపటి మార్గదర్శులు**

"పీ4లో భాగంగా బంగారు కుటుంబాలుగా నమోదైన వారు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలి. ఇవాళ్టి బంగారు కుటుంబాలు.. రేపటి మార్గదర్శులుగా ఎదగాలన్నదే నా ఆలోచన. సాయం పొందిన సాయం చేసేందుకు ముందుకు వస్తారు. ఈ కార్యక్రమం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి. దీన్ని విజయవంతంగా అమలు చేయగలిగితే ఈ కార్యక్రమం శాశ్వత్వంగా ఉండిపోతుంది. చాలా మందికి మంచి ఆలోచనలు ఉంటాయి.. ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యాలున్న వారు పేదరికం కారణంగా వెనుకబడిపోతున్నారు. ఇలాంటి వారికి చేయూతనిస్తే అద్భుతాలు






సృష్టిస్తారు. ఎన్నో కార్యక్రమాలు చేసిన నాకు.. పీ4 కార్యక్రమం మనస్సుకు చాలా దగ్గరగా ఉంది" అని చంద్రబాబు అన్నారు.

**- ప్రతి బంగారు కుటుంబానికి విజన్ డాక్యుమెంట్.**

"బంగారు కుటుంబాలుగా నమోదైన వారి అభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తాం. బంగారు కుటుంబాలు అభివృద్ధికి ఏం చేస్తే బాగుంటుంది.. వాళ్లు చేయగలిగే పనులేంటీ..? అనే అంశాలపై ఓ పది పాయింట్లతో కూడిన సర్వే చేపడుతున్నాం. వీరి అభివృద్ధికి ఏం చేస్తున్నామనే విషయాన్ని వివరించేందుకు ప్రతి బంగారు కుటుంబానికి విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక ప్రణాళికల ద్వారా వారి అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తాం. బంగారు కుటుంబాల స్థితిగతులపై ప్రతి మూడు నెలలకోసారి సమీక్ష చేపట్టాలి." అని సీఎం అన్నారు.

**- ఆగస్టు 15 నుంచి పీ4 ఫేజ్-1**

"ఆగస్టు 15 నుంచి పీ4 మొదటి విడత ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నా దగ్గర నుంచి ఎమ్మెల్యే వరకు పని చేయాలి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి క్షేత్ర స్థాయి ఉద్యోగి వరకు కృషి చేయాలి. బంగారు కుటుంబాలను.. మార్గదర్శులను గుర్తించే విషయంలో కొన్ని జిల్లాలు ఇంకా మెరుగ్గా పని చేయాలి. వచ్చే 15 రోజుల్లో దీని కోసం గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో కసరత్తు చేయాలి. ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలి." అని సీఎం సూచించారు. జూమ్ కాన్ఫరెన్సు ద్వారా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. సీఎం స్ఫూర్తితో తాను కూడా ఐదు పేద కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ ప్రకటించారు. షాజహాన్ ను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. దేశంలోనే తొలిసారిగా చేపట్టిన ఈ తరహా కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేసేందుకు సహకరిస్తామని ప్రజా ప్రతినిధులు సీఎంకు హామీనిచ్చారు. రాష్ట్ర సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో సీఎస్ విజయానంద్, స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ కుటుంబరావు, ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తలపై దాడికి పాల్పడింది వైసీపీ నాయకులే

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** గురువారం విజయానంద రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తేనబండ గంగా కాలనీలో చోటు చేసుకున్న ఘర్షణలో దాడికి పాల్పడింది వైకాపా నాయకులు, కార్యకర్తలేనని తెలుగుదేశం పార్టీ నాయకులు సి ఆర్ రాజన్, దొరబాబు, సురేంద్ర కుమార్, మోహన్ రాజ్ లు తెలిపారు. స్థానిక తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా చిత్తూరు నగరంలో వైకాపా నియోజకవర్గ ఇన్చార్జ్ విద్యా నంద రెడ్డి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడంతో పాటు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలపై దాడులు చేశారని తెలిపారు. తేన బండ గంగా కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పచ్చప్పంపై వైకాపా కార్యకర్తలు దాడి చేయడానికి తీవ్రంగా ఖండించారు. తెలుగుదేశం పార్టీ రాజ్యాంగ విలువలు ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రాధాన్యతీస్తోందని ఇలాంటి దాడులను సహించబోమని హెచ్చరించారు. ఐదేళ్ల వైకాపా పాలనలో తమ పార్టీ జెండా ,బ్యానర్లను కూడా కట్టకుండా అడ్డుకున్న వైకాపా నేతలు నేడు ప్రజాస్వామ్య విలువల పై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.

